بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 40

వార్షిక చందా 600/-రూ॥

06 అక్టోబర్ 2022 క్రీ, శ. 09 రబీఉల్ అవ్వల్ 1444 హి,ఖ. 06 తబూఖ్ 1401 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ عَمِلُوا السَّیِّاٰتِ ثُمَّ تَابُوۡا مِنۡۢ بَعۡدِہَا وَاٰمَنُوۡۤا ۫ اِنَّ رَبَّکَ مِنۡۢ بَعۡدِہَا لَغَفُوۡرٌ رَّحِیۡمٌ ○

**అనువాదం:** దుష్కార్యములు చేసి, తరువాత పశ్చత్తప్తులై క్షమాపణ గోరి, విశ్వాసమును అవలంభించిన వారికి నీ ప్రభువు దీని తరువాత కూడ సర్వ ప్రదాత, పరమ కారుణ్య మూర్తి.

**(ఆరాఫ్: 154).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

అల్లాహ్ తాలా అందమైన, ఆకర్షణియమైన లక్షణములను ఏ వ్యక్తి అయిన అనుగ్రహ రూపంలో వీక్షించినచో అతని విశ్వాసం అత్యున్నత పటిష్ట స్థాయికి చేరుకొనును. మరియు అయస్కాంతం వైపు ఇనుము ఆకర్షితమైనట్లు అతను కూడ అల్లాహ్ వైపు ఆకర్షితమగును. అల్లాహ్‌పై అతని అభిమానం, విశ్వాసం వృద్ధి చెందుతు చాలా పటిష్టమగును.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలు:**

అల్లాహ్ తాలా అందమైన, ఆకర్షణియమైన లక్షణములను ఏ వ్యక్తి అయిన అనుగ్రహ రూపంలో వీక్షించినచో అతని విశ్వాసం అత్యున్నత పటిష్ట స్థాయికి చేరుకొనును. మరియు అయస్కాంతం వైపు ఇనుము ఆకర్షితమైనట్లు అతను కూడ అల్లాహ్ వైపు ఆకర్షితమగును. అల్లాహ్‌పై అతని అభిమానం, విశ్వాసం వృద్ధి చెందుతు చాలా పటిష్టమగును. ఎందుకనగా అల్లాహ్‌తోనే అతని జీవన పరమార్ధం ముడిబడి యున్నదను విషయంను అతను పరీక్షించి తెలుసుకొనును. ఫలితంగా అల్లాహ్‌పైనే అతని నమ్మకం పటిష్టమవుతుంది. అందుకే అతను ఎలాంటి కృతిమాన్ని ప్రదర్శించకుండ, మరియు కల్పితాలు చూపకుండ సహజంగానే అల్లాహ్ వైపునకు పరుగెత్తును. మరియు అల్లాహ్ సహాయమునకు అనుక్షణం అర్హుడిగా భావించుకొనును. మరియు అల్లాహ్ పరిపూర్ణ లక్షణాలపై గల అవగాహన అతన్ని విజేయున్ని చేస్తుందనే నమ్మకంను చేకూర్చుతుంది. ఎందుకనగా అల్లాహ్ దయానుగ్రహములు మరియు సామర్ధ్యములను అనేక ఉదాహారణల రూపంలో అతను తన కళ్ళతో వీక్షించియుంటాడు. ఫలితంగా అతని దుఆలు విశ్వాసం మరియు నమ్మకపు చెలిమల నుండి వెలువడుతాయి. మరియు అతని ఒడంబడిక ధైర్యవంతమైన, పటిష్టమైన దృడత్వంను కల్గియుంటుంది. చివరికి చూస్తుండగానే దైవానుగ్రహ విస్వసనీయమైన కాంతి అధిక ప్రేరణతో అతనిలో లీనమవుతుంది. తద్వారా అతని వ్యక్తిత్వం పూర్తిగా అంతరించిపోతుంది. అత్యంత శక్తి వంతమైన, ఘనతగల దైవాన్ని అనుక్షణం స్మరించుకోవడం వలన, అతని హృదయం అల్లాహ్ గృహంగా మారుతుంది. ఏ విధంగానైతే మానవుని ఆత్మ అతను సజీవంగా ఉన్నంత వరకు అతని నుండి వేరు కాజాలదో, అదేవిధంగా శక్తి వంతుడైన, పరాక్రమవంతుడైన అల్లాహ్ నుండి అతని శరీరంలోనికి ప్రవేశించిన నమ్మకం ఏనాడు అతని నుండి దూరం కాజాలదు. అంతేగాకా అనుక్షణం ఒక పవిత్ర ఆత్మ అతనిలో ప్రోత్సాహన్ని నింపుతుంది. ఆ పవిత్ర ఆత్మ భోదనల వలనే అతను సంభాషించును మరియు సత్యాలు, వాస్తవాలు అతని నుండి వెలువడును. మరియు క్రౌర్యమంతుడు, శూరవంతుడి ఘనత గల గూఢారం అతని మదిలో అనుక్షణం ఉండును. మరియు ప్రేమ, సత్య, విశ్వాన అభిరుచి అనుక్షణం నీరులా అతనిలో ప్రవహించును. ఆ నీటిసాగు వలన అతని అవయవాలన్ని జలమయమైనట్లు కన్పించును. వారి కన్నులలో ఒక క్రొత్త ఆనందము ప్రత్యక్షమగును. నుదిటిపై వేరుగా ఒక కాంతి జల ప్రవాహంల ఉరకలేస్తున్నట్టు కనువిందు చేయును. అంతేగాక వారి ముఖంపై దైవ ప్రేమపు వర్షము వర్షించుచున్నట్లు భావప్రాప్తి కల్గును. మరియు నాలుక కూడ ఆ కాంతితో పూర్తిగా తన్మయం చెందును. ఒక విధముగా చెప్పదలచినచో వసంత ఋతువుకు ముందు వర్షించిన మేఘాల వలన చెట్ల కొమ్మలు, ఆకులు, పువ్వులు, కాయల మృధుత్వం హృదయానికి ఆహ్లాదం చేకూర్చిన విధముగా శరీర అవయవాలన్ని ఉల్లాసభరితంగా కనువిందు చేయును. కాని ఏ వ్యక్తి శరీరంలో ఇలాంటి ఆత్మ ప్రవేశించదో మరియు అతనికి ఇంతటి వికాసం లభించనిచో అతని శరీరమంతయు నిర్జీవమైనదిగా భావించబడును. మరియు విశ్వాస చెలిమ నుండి వెలువడు కాంతి, వికసింపజేయని ఆ నిర్జీవ హృదయానికి ఏ కలం కూడ వర్ణించలేని ఆ వికాసం, మృదుత్వం, ఆహ్లోదం లభించకపోగా అతని శరీరం నుండి ఒక రకమైన దుర్వాసన వచ్చును. కాని ఏ వ్యక్తికి ఈ కాంతినివ్వబడునో, మరియు ఎవరి మదిలో ఈ చెలిమ ప్రవహించునో అతనిలోని ఒక చిహ్నం ఏమనగా ఎల్లప్పుడు అతని హృదయానికి అన్ని విషయాలలో, ప్రతి మాటలో, ప్రతి పనిలో దైవము నుండి సహాయం పొందవలెనను కోరిక కల్గును. అందులోనే అతనికి మనోరంజకం, ప్రశాంతత లభించును. ఇవి లేకుండ అతను జీవించలేడు. మరియు దైవ శక్తిని పొందుటకు దైవగ్రంథములో నిర్ధేశించిన పదాలు పాప విమోచనకు ప్రసిద్ది చెందినవి.

పాప విమోచన అసలు అర్థం ఏమనగా మానవ లోపాలు బహిర్గతం కాకుండ, మరియు మానవ స్వభావంనకు దైవమే తన శక్తితో సహకరిస్తు, తన ఆశ్రయ, ప్రోత్సాహ భాందవ్యంలో చేర్చుకొనుటకు విజ్ఞాపణ చేసుకోవడం. ఈ పదమును కప్పిపుచ్చడమనే అర్థం నిచ్చు "ఘఫర" అను పదం నుండి తీసుకోబడినది. కావున దీని అర్ధం ఏమనగా అల్లాహ్ తాలా తన శక్తితో పావవిమోచనం కోరుకునే వ్యక్తి మనస్థత్వ బలహీనతలను కప్పిపుచ్చడం. కాని ఈ అర్ధంవే కాకుండ సాధారణ వ్యక్తుల కొరకు దీని అర్ధంను విశాలం చేయడమైనది. తద్వారా దాని అర్ధం ఈ విధంగా మారును, అది ఏమనగా చేసిన పాపములను కూడ అల్లాహ్ తాలా కప్పివుచ్చును. కాని పైన పేర్కొనినట్లుగా అనగా అల్లాహ్ తాలా తన శక్తితో పావవిమోచనం కోరుకునే వ్యక్తి మనస్థత్వ బలహీనతలను కప్పిపుచ్చడం.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2093) హజ్రత్ సొహెల్ బిన్ సఅది రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక మహిళ బుర్దాను తీసుకొని వచ్చింది. బుర్దా అంటే ఏమిటో మీకు తెలుసా? అని మరల అడిగారు. అందుకు తెలును, అది అంచుకల్గిన దుప్పటి అని సమాధానం ఇచ్చారు. ఆ మహిళ ఇలా విన్నవించు కున్నది. ఓ రసూలుల్లాహ్! నేను ఈ దుప్పటిని మీకు బహూక రించడం కోసం నా చేతులతో తయారు చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దుప్పటిని తీసుకున్నారు. హుజూర్ (స)కు ఆ దుప్పటి అవసర ముండెను. ఆ తరువాత హుజూర్ (స) ఆ దుప్పటిని తమ ఒంటిపై వేసుకొని మా వద్దకు బయటికి వచ్చారు. ప్రజలలో నుండి ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్ ! ఆ దుప్పటిని నాకు ఇవ్వండి. నేను దానిని వాడుకుంటాను అని యాచించాడు. అందుకు హుజూర్ (స) సరే అని అన్నారు. ఆ తరువాత కొంత సమయం హుజూర్ (స)సమావేశంలో కూర్చున్నారు. మరల ఇంట్లోకి వెళ్ళి ఆ దుప్పటిని మడత వేసి ఆ వ్యక్తికి ఇచ్చారు. ప్రజలు అతనితో నీవు చేసిన పని ఏమి బాగాలేదు , హుజూర్ (స) ఏదియు కాదని అనరనే విషయం నీకు తెలిసి కూడ నీవు ఎందుకు అడిగావు అని మంద లించారు. అందుకు ఆ వ్యక్తి 'దేవుని ప్రమాణం! నేను మరణించినచో నా శవ వస్త్రం కోసమని దానిని యాచించాను అని సమాధానం ఇచ్చాడు. హజ్రత్ సొహెల్ రజి ఇలా అన్నారు. ఆ దుప్పటియే ఆ వ్యక్తికి శవ వస్త్రంగా ధరింపజేశారు. (బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).

**ఈ సంచికలోని అంశాలు:**


1 ⇔ జుమా ప్రసంగం 19 ఆగష్టు 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హుజూర్ అన్వర్ గారి జర్మనీ దేశానికి చెందిన పర్యటనలు. దివి 1 జులై 2013 . ............ 11వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బద్రి అనుచరుల ప్రస్తావనలో క్రమంగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి యల్లాహు తాలా అన్‌హు గారి కాలమును గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. అదే విధముగా వారి రజి కాలంలో చోటుచేసుకున్న వీరగాథలను గూర్చి ప్రస్తావించడం జరుగుచున్నది. వారి రజి కాలంలో సిరియావైపు వారు వేసిన అడుగులను గూర్చి ఈ రోజు తెలియజేయడం జరుగుతుంది.

మరోవైపు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి తైమా చేరుకొని అక్కడే స్థిరపడ్డారు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల వారు వచ్చి వారి రజిని కలిసారు. రోమన్‌లకు కూడ పెద్ద సంఖ్యలో వస్తున్న ముసల్మానుల సైన్యంను గూర్చి తెలిసింది. అందుకు వారు తమ అధీనంలో ఉన్నటు వంటి అరబ్‌లనుండి సిరియా యుద్ధం కోసం సైన్యాన్ని కోరినారు.

మన ప్రియమైన అమరుడు నసీర్ అహ్మద్ గారు . వీరు అబ్దుల్ ఘని గారి కుమారుడు. రబ్వా దారుల్ రహ్మత్ తూర్పులో ఉంటున్నారు. 12 ఆగష్టుకు ఒక అహ్మదియ్య శత్రువు చురకత్తితో దాడి వారిని హతమార్చినాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 ఆగష్టు 2022, (19 జహూర్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

బద్రి అనుచరుల ప్రస్తావనలో క్రమంగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి యల్లాహు తాలా అన్‌హు గారి కాలమును గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. అదే విధముగా వారి రజి కాలంలో చోటుచేసుకున్న వీరగాథలను గూర్చి ప్రస్తావించడం జరుగుచున్నది. వారి రజి కాలంలో సిరియావైపు వారు వేసిన అడుగులను గూర్చి ఈ రోజు తెలియజేయడం జరుగుతుంది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి తిరుగుబాటు దారులను అణిచివేసిన తరువాత అరబ్ పటిష్టమైనది. ఈ క్రమంలోనే వారు రజి బయటి దేశపు క్రూర శత్రు రాజులైన రోమన్‌లతో యుద్ధం చేయాలని ఆలోచించసాగారు. కాని ఇంకా ఆ విషయాన్ని వారు రజి బయట పెట్టలేదు. వారు శత్రు దేశస్తులు, ముసల్మానులను పదే పదే ఇబ్బందులకు గురి చేయుచున్నారు. సిరియా దేశ రాజ్యాన్ని, ప్రస్తుతం ఉన్నటు వంటి సిరియా దేశపు సామ్రాజ్యాన్ని రోమన్ సామ్రాజ్యంగా పిలుచుకునేవారు. ఆ సామ్రజ్య చక్రవర్తిని ఖైసర్ అనే బిరుదుతో పిలుచుకునేవారు.

వారు రజి ఈ అంశాలను గూర్చియే ఆలోచించుచుండగా హజ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజి వారి రజి సన్నిధికి చేరుకున్నారు. వారి రజి ప్రక్కన కూర్చున్నారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా గారు! మీరు సిరియా సామ్రాజ్యంపై యుద్ధాన్ని ప్రకటించాలని చూస్తున్నారా? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అవును నేను ప్రకటించాలని అనుకుంటున్నాను. కాని ఇప్పటి వరకు ఈ విషయాన్ని గూర్చి ఎవరికి తెలియ జేయలేదు. మరి నీకు ఎలా తెలిసింది? అని అడిగారు. అప్పుడు హజ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! నేను ఒక కలను చూసాను. అందులో మీరు మీ సైన్యాన్ని తీసుకొని చాలా కష్టతరమైన ఒక పర్వత మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఆ క్రమంలోనే మీరు ఒక శిఖరానికి చేరుకున్నారు. ప్రజలను చూసారు. మీతో పాటు మీ మిత్రులు కూడ ఉన్నారు. ఆ తరువాత మీరు ఆ పర్వత శిఖరం నుండి సారవంతమైన నేలమీదికి వచ్చారు. అందులో కోటలు, నదులు, నగరాలు, ఎత్తైన భవనాలు ఉన్నాయి. అన్యారాధులతో యుద్ధం చేయండి, మీ విజయానికి, మీ యుద్ధ సంపదకు నేను బాధ్యుడిని అని మీరు అదేశించి, అభయాన్నిచ్చారు. ఫలితముగా ముసల్మానులు యుద్ధాన్ని ప్రారంభించారు. నేను కూడ ఒక పతాకమును చేతపట్టుకొని ఆ సైన్యంలో పాల్గొన్నాను. నేను ఒక నగరం వైపు వెళ్ళగా వారు నా నుండి అభయాన్ని కోరారు. నేను వారికి రక్షణ కల్పించాను. నేను అక్కడి నుండి తిరిగి వచ్చేసరికి మీరు ఒక గొప్ప కోటను జయించారు, మీకు అంత్యంత వైభవమైన విజయం లభించింది. వారు మిమ్ములను కూడ అభయాన్ని కల్పించండని కోరారు. మీ కోసం ఒక సింహాసంను ఏర్పాటు చేయడం జరిగింది. మీరు ఆ సింహాసనాన్ని అధిరోహించారు. ఆ సందర్భములో మీతో ఒక వ్యక్తి ఇలా అన్నాడు. అల్లాహ్ తాలా మీకు విజయాన్ని చేకూర్చినాడు. మీకు సహాయాన్ని అందించాడు. కావున మీరు మీ అల్లాహుకు కృతజ్ఞతలు తెల్పండి, అతనికి విధేయులై ఉండండి. ఆ తరువాత ఆ వ్యక్తి ఈ అధ్యాయాన్ని చదివి వినిపించాడు. ఇజా జాఅ నస్‌రుల్లాహి వల్ ఫత్‌హు . వ రఅయితన్నాస యద్‌ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్‌వాజా. ఫ సబ్బిహ్ బి హమ్‌ది రబ్బిక వస్తఘ్‌ఫిర్‌హు ఇన్నహు కాన తవ్వాబా అనగా ఎప్పుడైతే అల్లాహ్ తాలా సహాయ సహకారాలు నీకు అందుతాయో అప్పుడు ప్రజలు తండోప తండాలుగా అల్లాహ్ ధర్మంలోకి ప్రవేశించడాన్ని నీవు చూస్తావు. కావున నీవు నీ అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచూ, అతనిని ప్రసంశించుము, అతనిని మన్నించమని కోరుకొనుము. నిశ్చయముగా అతడే ప్రాయశ్చితమును అంగీకరించువాడు. ఆ తరువాత నాకు మేలుకువ వచ్చింది అని వివరించారు. ఇది చాలా పెద్ద కల.

అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఆ కలను విన్న తరువాత ఇలా అన్నారు. మీ చూపు చల్లాగా ఉండుగాకా!. మీరు చాలా మంచి కలను చూశారు. కావున మంచే జరుగుతుంది. ఇన్షా అల్లాహ్. మరల హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఆ కల ద్వారా మీరు నాకు విజయపు శుభవార్తను అందించారు. ఆపై నా మరణ వార్తను గూర్చి కూడ తెలియజేశారు. ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి కన్నుల నుండి కన్నీరు కారసాగింది. మరల వారు రజి ఇలా తెలిపారు. ఇకపోతే కఠినమైన రాళ్ళ మార్గం నుండి పర్వతపు శిఖరానికి చేరుకోవడం అక్కడి నుండి ప్రజలను త్రొంగి చూడడం యొక్క అర్థమేమనగా, మనకు శత్రు సైన్యంతో పోరాడుటకు కొన్ని కష్టాలు ఎదురవుతాయి. శత్రు సైనికులు కూడ ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఆ తరువాతయే మనకు విజయం లభిస్తుంది. సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇక పర్వతపు శిఖరం నుండి క్రిందికి దిగుతూ సారవంతమైన నేల వైపు రావడం. సస్యశామలమైన నేల, ఎత్తైన భవనాలు, నదులు, నగరాలు, కోటలు ఉండడం యొక్క అర్థమేమనగా, ఆ తరువాత మనం గతంలో కంటే ఎక్కువ సులువుగా సంతోషాలను, సౌకర్యవంతమైన జీవితాలను పొందుతాము. మనకు ఇంకా అనువైన సామ్రాజ్యం లభిస్తుంది. ఇకపోతే శత్రువులపై యుద్ధం చేయండని నేను ఆదేశించడం, నేను మీ విజయానికి, యుద్ధ సంపదకు బాధ్యత వహిస్తాను అని చెప్పడం లోని అర్థమేమనగా, నేను ముసల్మానులను అన్యారాధ దేశాల వైపు పంపించడం, వారిని జిహాద్ కోసం ప్రోత్సహించడం అని అర్థం. ఇక నీ చేతిలో ఉన్నటు వంటి పతాకము తీసుకొని నీవు ఆయా నగరాలలోని ఒక నరగం వైపు వెళ్ళడం, అక్కడి ప్రజలు నిన్ను అభయాన్ని కోరడం, నీవు వారికి అభయాన్ని ఇవ్వడం విషయానికి వచ్చినచో దాని అర్థమేమనగా, అల్లాహ్ తాలా నాకు విజయాన్ని ప్రసాదించిన ప్రాంతాలలోఒక ప్రాంతాన్ని జయించిన సేనాధిపతులలో నీవు కూడ ఒక సేనాధిపతివి. ఇకపోతే సింహాసనం పై నేను కూర్చున్నట్లుగా నీవు చూసిన విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా నాకు గౌరవాన్ని, కీర్తి ప్రతిష్టలను ప్రసాదించును. అన్యారాధులకు అవమానం, అప్రతిష్టలు చేకూరును. ఇకపోతే సత్కార్యములు చేయమని, అల్లాహుకు విధేయుడిగా ఉండమని నాకు చెప్పి, నాకు ఇక్లాస్ అధ్యాయం వినిపించడం వ్యక్తి విషయానికి వచ్చినచో దాని అర్థం నా మరణ వార్తను నాకు తెలియజేయడం అని అర్థం. ఈ అధ్యాయమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినప్పుడు ఈ అధ్యాయం ద్వారా హుజూర్ (స)కు మరణంను గూర్చి వార్తను అందిస్తున్నారని భావించారు.

(అల్ ఇక్తఫా బిమా తజ్‌మనహు మిన్ ముఘాజి రసూలుల్లాహ్ (స)... సంపుటి 2, భాగం 1, పుట 109-110, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1997)

(తారీఖే దిమిష్కల్ కబీర్ సంపుటి 1,భాగం 2, పుట 44, జికర్ ఎహాతిమీమ్ అబూబకర్ .....)(మర్దాన్ అరబ్, భాగం , అల్లామా అబ్దుస్సత్తార్ హమ్దాని, పుట 108-109 , ప్రచురణ 2013)

ఆ కలకు హజ్రత్ అబూబకర్ రజి పై విధముగా అర్ధాన్ని చెప్పారు.

మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి సిరియాను జయించాలనే సంకల్పంతో యుద్ధ ఏర్పాట్లు ప్రారంభించాలని భావించి, సలహాలు సంప్రదింపులు జరపడం కోసం హజ్రత్ ఉమర్‌రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వకాస్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిలతో పాటు బదర్ యుద్ధంలో పాల్గొన్న ప్రముఖ ముహాజిర్ మరియు అన్సార్ అన్సార్‌లను మరియు ఇతర అనుచరులను పిలిపించారు. అందుకు అనుచరులందరు హజ్రత్ అబూబకర్ రజి సన్నిధిలో సమావేశం కాగా, వారు రజి ఇలా అన్నారు. అల్లాహ్ అనుగ్రహాలు అసంఖ్యాకముగా ఉన్నాయి. మన సత్కార్యములు అందుకు కృతజ్ఞతలుగా చాలవు. కావున ఈ విషయంలో ప్రత్యేకించి అల్లాహ్ తాలాను ఎక్కువగా స్మరించుతూ ఉండాలి. అతడే మనపై ఉపకారం చేశాడు. ఒక కలిమాపై ఏకం చేశాడు. మన మధ్యలో సమఖ్యతను కుదిర్చాడు. మీకు ఇస్లాంను గూర్చి మార్గదర్శనం చేశాడు. మీ నుండి షైతాన్‌ను దూరం చేశాడు.

కావున ఇకపై మిమ్ములను అన్యారాధనకు గురి చేయడానికి, అల్లాహ్ కాకుండా మరొకరిని ఆరాధించమని ప్రోత్సహించడానికి షైతాన్‌కు ఎలాంటి అవకాశవమే లేదు. నేడు అరబ్ మొత్తం ఒక సమాజంగా, ఒకే తల్లిదండ్రుల సంతానం వలే ఐక్యమత్యంగా ఉన్నారు. కావున వీరిని రోమన్‌లతో యుద్ధం చేయడానికి సిరియాకు పంపించాలని నేను భావిస్తున్నాను. వారిలో మృతి చెందిన వారు అమరులు. సత్కార్యములు చేయువారికి అల్లాహ్ తాలా ఉత్తమమైన ప్రతిఫలంను ఏర్పాటు చేశాడు. వారిలో సజీవంగా ఉన్నవారు ఇస్లాం ధర్మం కోసం పోరాడుతూ సజీవంగా ఉన్నవారిగా ఉంటారు. పైగా అల్లాహ్ తాలా నుండి దైవ సైనికుడిగా పుణ్యాలను, ప్రతిఫలాలను పొందుటకు అర్హులవుతారు. ఇది నా అభిప్రాయం. ఒక మీలో ప్రతి ఒక్కరు మీ ఇష్టం మేరకు మీ అభిప్రాయాలను తెల్పవచ్చును. అని హజ్రత్ అబూబకర్ రజి వారి నుండి సలహాలు కోరినారు.

అప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి లేచి నిలబడి ఇలా అన్నారు. సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. అల్లాహ్ తాలా కోరుకున్న వారికి శుభములను, లాభములను చేకూర్చును.

అల్లాహ్ ప్రమాణం! మంచి పనిలో మేము ఎప్పుడు మీ కన్న ముందుండాలని ప్రయత్నించినా కూడ మీరు ఎల్లప్పుడు మా కన్న ముందుంటారు. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం. అతడు కోరుకున్న వారికే ఈ అనుగ్రహంతో సత్కరించును.

అల్లాహ్ ప్రమాణం! నేను కూడ మీ రజితో ఈ విషయంను గూర్చి మాట్లాడడం కోసమే మిమ్ములను కలవాలని ఆలోచించసాగాను. కాని అల్లాహ్ తాలా మాత్రం ముందుగా నా నోటి నుండి వెలువడక కుండా చూసి స్వయముగా మీ నోటి ద్వారనే ఆ విషయాన్ని వెల్లడించుటకు ఇష్టపడ్డాడు. నిశ్చయముగా మీ ఆలోచన సరైనది. అల్లాహ్ తాలా మీకు సరైన మార్గంను చూపించాడు.

ఆ తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జైద్ రజి, హజ్రత్ అలీ రజిలతో పాటు అక్కడ ఉన్నటు వంటి ముహాజిర్లు మరియు అన్సార్‌లు కూడ వారి రజి అభిప్రాయాన్ని ఏకీభవిస్తూ, ఇలా అన్నారు: మేము మీ ఆదేశాన్ని పాటిస్తాము, మీ పట్ల విధేయతను ప్రదర్శిస్తాము. మేము మీ ఆదేశానికి భిన్నముగా నడుచుకోము. మేము మీ పిలుపుకు ఏకమైతాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మరల ప్రసంగించుటకు లేచి నిలబడ్డారు. ముందుగా వారు రజి అల్లాహ్‌ను అతని అర్హతలకు అనుగుణంగా స్మరించుకున్నారు. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ షరీఫ్‌ను పంపారు. ఆ తరువాత ఇలా అన్నారు: ఓ ప్రజలారా! నిశ్చయముగా అల్లాహ్ తాలా మీకు ఇస్లాం ధర్మమును అందించి మీకు ఎనలేని ఉపకారాన్ని చేశాడు. ధర్మ యుద్ధం ద్వారా మీకు గౌరవాన్ని కల్పించాడు. ఇస్లాం ధర్మం ద్వారా మీకు ఇతర ధర్మాలపై ప్రాధాన్యతను కల్పించాడు. కావున ఓ అల్లాహ్ దాసులారా! సిరియా దేశంలోని రోమన్ ప్రజలతో యుద్ధం చేయడానికి మీరు సిద్ధముగా ఉండండి. ఇక నుండి నేను మీపై అమీరలను నియమిస్తాను. వారే మీకు కమాండర్‌గా కూడ కొనసాగుతుంటారు.

మీరు మీ అల్లాహ్‌కు విధేయులుగా నడుచుకోండి. మీరు మీ అమీర్‌లకు వ్యతిరేకముగా నడుచుకోకండి. మీ సంకల్పాలను దేవుని ప్రీతికి అనుగుణముగా మల్చుకోండి. మీ వ్యక్తిత్వాన్ని, గుణగణాలను గొప్పగా సవరించుకోండి. అన్నపానియాల విషయంలో జాగ్రతలు పాటించండి. అల్లాహ్ తాలా నిశ్చయముగా నిష్ఠాతృతులకు, ఉపకారులకు తోడుగా ఉంటాడు.

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ బిలాల్ రజిను "ఓ ప్రజలారా! మీ రోమన్ శత్రువులతో యుద్ధం చేయడానికి సిరియా వైపు బయలుదేరండి అని, ముసల్మానులకు అమీర్‌గా హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి కొనసాగుతారు" అని ప్రకటించమని ఆదేశించారు. (అల్ ఇక్తిఫా బిమా తజ్‌మానఅ మిన్ మఘాజి రసూలుల్లాహ్ (స).... సంపుటి 2, భాగం 1, పుట 110-114 ఆలముల్ కుతుబ్, బైహ్రూత్ 1997).

సిరియా సామ్రాజ్యంను జయించడం కోసం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్‌హు అందరి కంటే ముందుగా హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజిను పంపించారు. ఈ క్రమంలోనే ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ అబూబకర్ రజి హజ్ నుండి తిరిగి మదీనాకు వచ్చిన తరువాత హిజ్రి 13వ సంవత్సరంలో వారు రజి హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజికు ఒక సైన్యాన్ని అప్పగించి వారిని సిరియావైపు పంపించారు అని గలదు. మరి కొన్ని కథనాలను చూసినచో హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను ఇరాక్ కు పంపించిన సమయంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజిను సిరియావైపు పంపించారని గలదు. కావున ఈ విధముగా చూసినచో సిరియాను జయించడం కోసం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి చేతికే మొదటి పతాకంను అప్పగించడం జరిగింది.

ఇదియే గాకుండా మరొక కథనము ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా 11 సైన్యాలను పంపిన సమయంలోనే హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజిను సిరియా సరిహద్దులలో రక్షణ కోసం తైమాకు పంపించారని, అక్కడి నుండి కదలకూడదని ఆదేశించినట్లు, అదే విధముగా చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు తనను కలిసే అనుమతి ఇవ్వాలని, ధర్మభ్రష్టుల కాని వారిని మాత్రమే సైన్యంలో చేర్చుకోవాలని, ఎవరైతే మీతో పోరాడుతారో వారితోనే పోరాడాలని, నా వైపు నుండి మరొక ఆదేశం వచ్చే వరకు పై ఆజ్ఞలకే కట్టుబడి ఉండాలని సూచించినట్లు కూడ గలదు. తైమా కూడ సిరియా మరియు మదీనాల మధ్యలో ఒక ప్రముఖ నగరం పేరు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 252, సుమ్మ దఖల్తు సనతు సలాస అష్రతు, జికర్ ఫతహుష్షామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైహ్రూత్ 2006)(తారీఖుత్తిబ్రి, సంపుటి 2, పుట 332, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైహ్రూత్ 2012)(ఫ్రాంగ్ సీరత్ పుట 78, జవార్ అకాడమీ కరాచి)

హజ్రత్ అబూబకర్ రజి రోమన్‌లతో యుద్ధం చేయుటకు మదీనా ప్రజలనే కాకుండా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంత ముసల్మానులను కూడ సిద్ధం చేయడం ప్రారంభించారు. వారిని జిహాద్‌లో పాల్గొనమని ప్రోత్సహించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే వారు రజి యమన్ ప్రజలకు కూడ ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖ సారంశమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా తరుపున యమన్‌లో ఉన్న ముసల్మానులలో మరియు విశ్వాసులలో ఎవరి ముందు ఈ లేఖ చదవడం జరుగుతుందో వారందరికి శాంతి కల్గుగాకా!. నేను మీ ముందు అల్లాహ్ యొక్క స్తోత్రములను స్తోత్రించుచున్నాను. అతడు తప్ప మరొక ఆరాధ్యదైవం లేదు. అల్లాహ్ తాలా ముసల్మానులపై జిహాద్‌ను విధిగా ప్రకటించాడు. ఆపై వారు సాధ్యమైనంత మేరకు ఏర్పాట్లు చేసుకొని లేదా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకొని యుద్ధానికి బయలు దేరండి అని ఆదేశించాడు. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ జాహిదూ బి అమ్‌వాలికుం వ అన్‌ఫుసికుం ఫీ సబీలిల్లాహి అనగా దైవ మార్గంలో మీ సంపదతో మీ ప్రాణాలతో జిహాద్ చేయండి. మొత్తానికి జిహాద్ తప్పనిసరి చేయబడింది. అల్లాహ్ తాలా సన్నిధిలో అందుకు అత్యంత గొప్ప ప్రతిఫలం ఉన్నది. అందుకే ముసల్మానులను సిరియాలోని రోమన్‌లతో జిహాద్ చేయడం కోసం తయారు చేసుకొమ్మని ఆదేశించారు. వారి సంకల్పాలు మంచిగా, చాలా ఉన్నతముగా ఉన్నవి. కావున ఓ అల్లాహ్ దాసులారా! మీ ప్రభువు బాధ్యతలను మరియు ప్రవక్త గారి సాంప్రదాయంను మరియు విజయం, యుద్ధ సంపద లేదా వీరమరణం అనే ఈ రెండింటిలో ఏదో ఒక దాని కోసం త్వరపడండి. అల్లాహ్ తాలా తన దాసుని ఆచరణ రహిత మాటలను ఏ మాత్రం సంతోషించడు. అలాగే అతని శత్రువులతో జిహాద్ చేయకుండా కూర్చొవడాన్ని

కూడ ఏ మాత్రం ఇష్టపడడు. వారు సత్యాన్ని స్వీకరించి, ఖుర్‌ఆన్ కరీం బోధనలను ఆచరించు వరకు ఇష్టపడడు. అల్లాహ్ తాలా మీ ధర్మాన్ని కాపాడుగాకా!, మీ హృదయాలకు సన్మార్గంను ప్రసాదించుగాకా!, మీ కార్యములను పవిత్రము చేయుగాకా!, సహనంను పాటించు యుద్ధ వీరుల వలే మీకు ప్రతిఫలంను అనుగ్రహించు గాకా!.

హజ్రత్ అబూబకర్ రజి ఈ లేఖను హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ద్వారా పంపించారు. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: నేను యమన్‌కు చేరుకున్నాను. వీధివీధికి తిరుగుతూ ఒక్కొక్క తెగవారికి ఈ లేఖను చదివి వినిపించాను. నేను వారి ముందు హజ్రత్ అబూబకర్ రజి గారి లేఖను చదివి వినిపించాను. ఆ తరువాత నేను లేఖను చదివి వినిపించిన తరువాత సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును అని, అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేదని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫాను మరియు ముసల్మానులకు సందేశాన్ని చేరవేయువాడను. శ్రద్ధగా వినండి! నేను ముసల్మానులను ఒక సైన్యం రూపంలో ఏకం చేశాను. వారిని వారి శత్రువుల వైపు పంపడానికి కేవలం మీ (అనగా మదీనాకు రావడం) కోసం ఎదురుచూడడమే అడ్డుకున్నది. కావున మీరు త్వరగా మీ సోదరులవైపు పరుగెత్తండి. ఓ ముసల్మానులారా! అల్లాహ్ మిమ్ములను కరుణించుగాకా!.

(అల్ ఇఖ్తిఫా బిమా తజ్‌మన మిన్ మఘాజి రసూలుల్లాహ్ (స) ..... సంపుటి 2, భాగం 1, పుట 115-116, ఆలముల్ కుతుబ్1997)

హజ్రత్ అనస్ రజి మదీనాకు తిరిగి వచ్చారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజికు ప్రజల రాకను గూర్చి శుభవార్తను అందిస్తు ఇలా అన్నారు: యమన్‌లోని వీరులు, ధైర్యవంతులు, గుర్రపు స్వారీలు చేయువారు, చెల్లాచెదురు వెంట్రుకలు గలవారు, మట్టి దుమ్ములతో నిండినవారు మీ వద్దకు చేరుతున్నారు. వారు ధనముతో, సామాగ్రితో, భార్య పిల్లలతో పాటు బయలుదేరినారు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహార శైలి, అలీ ముహమ్మద్ సేలాబీ, అనువాదం పుట 439, అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్, పాకిస్తాన్)

మరోవైపు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి తైమా చేరుకొని అక్కడే స్థిరపడ్డారు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల వారు వచ్చి వారి రజిని కలిసారు. రోమన్‌లకు కూడ పెద్ద సంఖ్యలో వస్తున్న ముసల్మానుల సైన్యంను గూర్చి తెలిసింది. అందుకు వారు తమ అధీనంలో ఉన్నటు వంటి అరబ్‌లనుండి సిరియా యుద్ధం కోసం సైన్యాన్ని కోరినారు.

హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి హజ్రత్ అబూబకర్ రజికు రోమన్‌ల యుద్ధ సన్నహాలను గూర్చిన సమాచారంను అందించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి "నీవే ముందుగా యుద్ధాన్ని ప్రారంభించుము, తక్కువ సైన్యం ఉన్నదని ఆందోళన చెందకుము, అల్లాహ్ తాలాను సహాయం కోరుము" అని సమాధానంను పంపారు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి రోమన్‌ల వైపు ముందుకు కదిలారు. కాని వారు ఎప్పుడైతే రోమన్ సైనికుల వద్దకు చేరుకున్నారో అప్పుడే వారు నలువైపులకు చెల్లాచెదురై పోయారు. అలా వారు తమ చోటును వదిలారు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి ఆ ప్రాంతాన్ని స్వాదీనం చేసుకున్నారు. వారి రజి వద్ద ఉన్నవారిలో అధికులు ముసల్మానులైనారు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి హజ్రత్ అబూబకర్ రజికు సమాచారంను అందించారు. హజ్రత్ అబూబకర్ రజి మరల ఇలా వ్రాసారు. మీరు ఇంకా ముందుకు వెళ్ళండి. కాని వెనుక నుండి శత్రువులు దాడి చేయకుండా చేసుకొనుము అని సూచించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి వారిని తీసుకొని ముందుకు కదిలారు. వరరురొక ప్రాంతానికి చేరుకొని బస చేశారు. అక్కడ వారిని ఎదురించడం కోసం ఒక రోమన్ ఫాద్రి బాహాన్ వచ్చాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి అతడిని ఓడించారు. అతడి సైన్యంలో అధికులను హతమార్చడం జరిగింది. బాహాన్ అక్కడి నుండి తప్పించుకొని దిమిష్కకు పారిపోయాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి ఈ సమాచారంను గూర్చి హజ్రత్ అబూబకర్ రజికు తెలియజేశారు. ఆపై మరికొంత సైన్యాన్ని పంపించమని విన్నపం చేశారు. ఆసమయంలో హజ్రత్ అబూబకర్ రజి వద్దకు యమన్ నుండి వచ్చి సిరియా యుద్ధం కోసం బయలు దేరు మొదటి సైనిక పటాలము సిద్ధముగా ఉన్నది. వారే కాకుండా మక్కా మరియు యమన్ దేశాల మధ్యలో ఉన్నటు వంటి ప్రజలు కూడ వచ్చారు. వారిలో హజ్రత్ జుల్ గులాఅ రజి ఊడ ఉన్నారు. అంతే గాకుండా హజ్రత్ ఇక్రమా రజికూడ ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా యుద్ధం చేసి విజేయుడిగా హజ్రత్ అబూబకర్ రజి వద్దకు తిరిగి వచ్చారు. వారితో పాటు అక్కడి ప్రాంతాల ప్రజలు కూడ వచ్చారు. వారిని గూర్చి హజ్రత్ అబూబకర్ రజి జకాత్ సేకరులకు ఇలా అదేశించారు. ఎవరైతే మార్పును కోరుకుంటున్నారో వారిని మార్చండి. అందుకు అందరు మార్పును కొరుకున్నారు. కావున వారందరిని మార్చి ఒక క్రొత్త సైన్యాన్ని ఏర్పాటు చేయడమైనది. అందుకే ఆ సైన్యానికి జైషుల్ అబ్దాల్ అని నామకరణం చేయడమైనది. ఈ సైన్యం హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజికు వద్దకు చేరుకున్నది. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ప్రజలను సిరియా యుద్ధం కోసం ప్రోత్సహించారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ వలీద్ బిన్ ఉఖ్బా రజిను హజ్రద్ ఖాలిద్ బిన్ సయీద్‌రజి వద్దకు చేరుకొమ్మని ఆదేశించారు. వారు హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి వద్దకు చేరుకొని మదీనా ప్రజలు తమ సోదరులకు సహాయం అందించుటకు తహతహలాడు చున్నారని, హజ్రత్ అబూబకర్ రజి సైన్యాన్ని పంపుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారనే శుభవార్తను అందించారు. ఈ శుభవార్తను వినగానే హజ్రత్ ఖాలిద్ బిన్ సయీధ్ రజి ఆనందాన్ని వ్యక్త పరిచారు. రోమన్ సామ్రాజ్యాన్ని జయించిన కీర్తి తనకే దక్కాలనే ఉద్దేశంతో హజ్రత్ వలీద్ బిన్ ఉఖ్బా రజిను తన వెంట తీసుకొని రోమన్ సైన్యంపై దాడి చేయుటకు సిద్ధపడ్డారు. ఆ సమయంలో రోమన్ సైన్యానికి బాహాన్ సేనాధిపతిగా కొనసాగుచున్నాడు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 252-253, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)( అల్ బదాయత్ వన్నిహాయత్ సంపుటి 4, భాగం 7, పుట 4, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 332, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్) (హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ అనువాదం పుట 340-341, ప్రచురణ బుక్ కార్నర్ షోరూం జిహ్‌లం.)

హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి రోమన్ సైన్యంపై దాడి చేసేటప్పుడు వెనుక నుండి శత్రువులు దాడి చేయుటకు వీలు కల్గునంత ముందుకు వెళ్ళకుండా యుద్ధం చేయుమని హజ్రత్ అబూబకర్ రజి చేసిన ఆదేశాన్ని మర్చిపోయి వెనుక ఏం జరుగబోతుందో ఊహించకుండా చాలా ముందుకు వెళ్ళారు. అన్నింటిని మించి ఇతర అమీర్‌ల సైన్యం చేరుకోకముందే రోమన్‌లతో యుద్ధాన్ని ప్రారంభించారు. బాహాన్ తన వారితో కలిసి వారి ముందు నుండి తప్పించుకొని దిమిష్కస్‌కు పారిపోయాడు. బాహాన్ వెనుకకు వెళ్ళిపోవడం నిజానికి ఒక పన్నాగం. అతడు ముసల్మానులను తన గుప్పట్లోకి తీసుకొని వెనుక నుండి దాడి చేయాలని చూస్తున్నాడు. ఇలాంటి ప్రమాదంను గూర్చి హజ్రత్ అబూబకర్ రజి ముందే హెచ్చరించారు. కాని విజయస్ఫూర్తి హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజిను హజ్రత్ అబూబకర్ రజి హెచ్చరికను మర్చిపోవునట్లు చేసింది. అందుకే వారు ముందుకు వెళ్ళారు. హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజి శత్రువు సేనాలలో దూసుకెళ్ళారు. ఆ సమయంలో వారికి తోడుగా హజ్రత్ వలీద్ భిన్ ఉఖ్బా రజితో పాటు హజ్రత్ జుల్ కలాఅ రజి మరియు హజ్రత్ ఇక్రమా రజి లు కూడ ఉన్నారు. అక్కడ హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజిను బాహాన్ సైన్యపు పటాలములు ఒక్కసారిగా నలువైపుల చేరి ముట్టడి చేశాయి. వారికి దారిలేకుండా చేశాయి. హజ్రత్ ఖాలిద్ రజి ఆ విషయం ఇంకా తెలియనే తెలియదు. ఆ తరువాత బాహాన్ ముందుకు వచ్చాడు. ఒకచోట హజ్రత్ ఖాలిద్ రజి కుమారుడు సయీద్ కొంత మందితో కలిసి నీటి కోసం వెదుకుతుండగా వారిని పట్టుకొని హతమార్చినాడు. ఈ విషయం హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజికు తెలిసింది. అనగా వారి కుమారుడు మరియు అతని మిత్రులు హతమార్చబడ్డారు. అమరులైన విషయం తెల్సింది. ఈ విషయం తెలియగానే గుర్రపు స్వారి సైన్యంతో కలిసి అక్కడి నుండి తప్పించుకొని వచ్చారు. విషయం తెలుసుకున్న తరువాత యుద్ధం చేయడానికి బదులుగా పారిపోయి వచ్చారు. వారి తరువాత అనేక మంది సైనికులు గుర్రాలు మరియు ఒంటెలపై స్వారి చేస్తూ తప్పించుకొని వచ్చారు. ఖాలిద్ రజి ఓటమిని చవి చూస్తూ జుల్ మర్వా వరకు చేరుకున్నారు. కాని హజ్రత్ ఇమ్రా రజి మాత్రం తమ స్థానంను మాత్రం వీడలేదు. పైగా ముసల్మానులకు సహకరిస్తూనే ఉన్నారు. ఈ జుల్ మర్వా ప్రాంతం మక్కా మరియు మదీనా మధ్యలో మదీనా నుండి 92 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ప్రాంతం. మొత్తానికి హజ్రత్ ఇక్రమా రజి బాహాన్ మరియు అతని సైన్యాన్ని హజ్రత్ ఖాలిద్ రజిను వెంబడించకుండా అడ్డుకున్నారు. ఈ విషయం హజ్రత్ అబూబకర్ రజికు తెలియగా వారు రజి హజ్రత్ ఖాలిద్ రజిపట్ల తీవ్ర కోపాన్ని ప్రదర్శించారు. పైగా మదీనాలో ప్రవేశించకూడదని ఆదేశించారు. ఆ తరువాత వారికి మదీనాలో ప్రవేశించుటకు అనుమతి లభించింది. అప్పుడు తన తప్పిదం విషయంలో హజ్రత్ అబూబకర్ రజిను క్షమించమని కోరారు.

(తారీఖే తిబ్రి, భాగం 2, పుట 333-334, దారుల్ కుతుబుల్ ఇల్మియత్

బెహారూత్ 2012)(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి హైకల్ అనువాదం పుట 341)(ఫ్రాంగ్ సీరత్ పుట 56, 269, జవార్ అకాడమి కరాచి)

హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ రజియొక్క అపజయాన్ని చూసిన కూడ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సంకల్పంలో, పట్టుదలలో ఏ మాత్రం తేడా రాలేదు. హజ్రత్ ఇక్రమా రజి మరియు హజ్రత్ జుల్ కలాఅ రజిలు ఇస్లామీ సైన్యాన్ని రోమన్ల వలలో నుండి కాపాడుతూ తిరిగి సిరియా సరిహద్దు ప్రాంతాల వరకు సురక్షితముగా తీసుకవచ్చారని, అక్కడ సహాయం కోసం ఎదురు చూస్తున్నారనే విషయం తెలియగానే హజ్రత్ అబూబకర్ రజి ఒక్క క్షణం కూడ వృధా చేయకుండా సైన్యంను పంపించుటకు ఏర్పాట్లు చేశారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఈ క్రమంలో నాలుగు పెద్ద సైన్యాలను సిద్ధం చేసి వాటిని నలుగు వేరు వేరు మార్గాల ద్వారా పంపించారు. వాటి వివరాలు ఈ విధముగా ఉన్నాయి.

వాటిలో మొదటి సైన్యం యజీద్ బిన్ అబూసుఫ్యాన్‌ది. వీరు హజ్రత్ ముఆవియా రజి గారి సోదరులు. అబూ సుఫ్యాన్ వంశంలోనే చాలా గొప్ప వ్యక్తి. సైన్యంగా పంపించబడిన వారిలో వీరిది మొదటి సైన్యం. ఈ సైన్యం సిరియా వైపు బయలుదేరింది. హజ్రత్ అబూబకర్ రజి ఈ సైన్యానికి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ రజిను అమీర్‌గా నియమించారు. వారికి దిమిష్కస్‌కు చేరుకొని దిమిష్కస్‌ను జయించు మరియు అవసరం ఉన్నప్పుడు ఇతర మూడు సైనిక పటాలకు సహాయం అదించు బాధ్యతను అప్పగించారు. ఈ సైన్యంలో ప్రారంభ దశలో సైనికులు 3వేల మంది ఉన్నారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి సహాయ సైన్యాన్ని పంపగా వీరి సంఖ్య 7వేలకు చేరింది. హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ రజిసైన్యంలో మక్కాకు చెందిన వారిలో సుహైల్ బిన్ అమర్ మరియు వారిలాంటి గొప్ప పేరు ప్రఖ్యాతలు గల వారు కూడ ఉన్నాఉ. సుహైల్ బిన్ అమర్ మూర్ఖత్వపు కాలంలో కూడ ఖురైష్‌ల ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా, తెలివైన నాయకుడిగా ఉండేవారు. హుదేబియా ఒప్పంద సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసుకోవడానికి వీరు మక్కా వారి తరుపున ప్రతినిధిగా పాల్గొన్నారు. మక్కా విజయ సమయంలో వీరు ఇస్లాంను స్వీకరించారు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి, అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం, పుట 441, అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ పాకిస్తాన్) (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 333, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్) (ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 585-586, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ రజి కొరకు పతాకంను సిద్ధము చేసినప్పుడు రబీఅ బిన్ అమీర్‌ను పిలిపించారు. వారి కోసం కూడ ఒక పతాకంను ఏర్పాటు చేశారు. ఆపై వారిని కూడ యజీద్ బిన్ అబూసుఫ్యాన్‌తో కలిసి బయలు దేరమని, వారికి భిన్నముగా, అవిధేయంగా నడుచుకో కూడదని ఆదేశించారు. ఆ తరువాత మరల వారు రజి హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ రజిను ఉద్దేశించి ఇలా అన్నారు. ఒకవేళ నీ సైన్యపు మొదటి భాగానికి రబీఅ బిన్ ఆమిర్‌ను సేనాదిపతిగా నియమించ దలచినచో నిశ్చయముగా నియమించుకో, ఎందుకనగా అల్లాహ్ పుణ్య దాసులలో వారు కూడ ఒక పుణ్య దాసుడని నేను భావిస్తున్నాను అని అన్నారు. అందుకు హజ్రత్ యజీద్ రజి ఇలా అన్నారు: వారిని గూర్చిన మీకు ఉన్న సదాభిప్రాయం, వారి పట్ల మీకు ఉన్న నమ్మకం నా మనస్సులో వారి గౌరవాన్ని మరింత పెంచాయి అని తెలిపారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి కూడ వారితో కలిసి కాలి నడకన నడవసాగారు. అప్పుడు హజ్రత్ యజీద్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా గారు! మీరు కూడ స్వారీ చేయండి. లేదా నేను కూడ మీతో కలిసి నడవడానికి నాకు అనుమతినైన ఇవ్వండి , ఎందుకనగా మీరు నడస్తుండగా, నేను స్వారి చేయడం నాకు ఇష్టంలేదు అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: నేను స్వారి చేయను. నీవు క్రిందికి దిగుటకు అనుమతించను . నేను కూడ దైవ మార్గంలో నా అడుగులను వేస్తున్నాను అని భావిస్తున్నాను.

మరల వారు రజి హజ్రత్ యజీద్ రజికు హితోపదేశం చేస్తూ ఇలా అన్నారు: ఓ యజీద్! దైవభీతిని అలవర్చుకొమ్మని, అతని పట్ల విధేయతను చూపమని, అతని కొరకు త్యాగం చేయమని, అతనికి భయపడుము అని నేను నీకు హితోపదేశం చేస్తున్నాను. శత్రువులతో నీవు యుద్ధం చేస్తున్నప్పుడు అల్లాహ్ నీకు విజయాన్ని ప్రసాదించినప్పుడు నీవు నమ్మకద్రోహం చేయకూడదు. శవాలను ఏమి చేయకూడదు. అనగా మృతుల, చనిపోయినవారి శరీర అవయవాలను కోయకూడదు. మీరు ఇచ్చిన మాట తప్పకూడదు. పిరికితనంను చూపకూడదు. చిన్న పిల్లలను హతమార్చకూడదు. వృద్ధులను, మహిళలను చంపకూడదు. ఖర్జూర వృక్షాలను కాల్చకూడదు. తోటలను నాశనం చేయకూడదు. ఫలములను ఇచ్చు చెట్లను నరికి వేయకూడదు. అహార అవసరాలకు కాకుండా అనవసరంగా ఏ జంతువును కూడబలి చేయవద్దు. చంపవద్దు. నీవు ప్రయాణిస్తున్న మార్గంలో కొందరు దేవుని కోసం తమను తాము అంకితం చేసుకొని చర్చీలలో ఉన్నవారు ఎదురవుతారు. నీవు వారిని గాని వారి ప్రార్థన స్థలాలను గాని ఏమి చేయకుండ వదిలి వేయుము. అనగా పాస్టర్లు, చర్చీలలో పనిచేసే ఫాద్రీలు ఉంటారు. వారిని ఏమి చేయకూడదు. అదే విధముగా షైతాన్ తలలోని మధ్య వెంట్రుకలు లేకుండా చేసిన కొందరు వ్యక్తులు కూడ కనిపిస్తుంటారు. వారి తల మధ్యలో ఎలా ఉంటుంది అనగా నిప్పుకోడి గ్రుడ్డును పెట్టుటకు నేలను త్రవ్వినట్లుగా వారి తల ఉండును. మరొక కథనములో ఈ విధముగా గలదు. మధ్యలో తల వెంట్రుకలను తీసివేసి, చుట్టు పట్టీల వలె తల వెంట్రుకలు ఉన్నవారు నీకు తారస పడుతారు. అప్పుడు నీవు వారి తల మధ్యలో ఖడ్గంతో దాడి చేయుము. వారిని హత్య చేయు అదేశం గలదు. ఆయా ప్రజలను గూర్చిన అనేక కథనాలున్నాయి. వీరు క్రైస్తవులకు చెందిన ఒక వర్గం వారు. కాని పాస్టర్లు కారు. కాని మత నాయకులుగా చెలామని అవుతుంటారు. వీరు ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొడుతుంటారు. పైగా యుద్ధంలో కూడ వీరు పాల్గొంటారు. అందుకే హజ్రత్ అబూబకర్ రజి ఫాద్రీలను, చర్చీలలో ఉండేవారిని ఏమి అనకండి. కాని ప్రజలను తమ వెంట త్రిప్పుకొనువారిని, యుద్ధానికి ప్రేరేపించివారిని, ముసల్మానులతో యుద్ధాలు చేయాలని రెచ్చగొట్టువారిని వదిలి వేయకూడదు. వారితో యుద్ధం చేయండి. ఎందుకనగా వారు యుద్ధాలు చేస్తుంటారు. యుద్ధం కోసం ప్రజలను రెచ్చగొడుతుంటారు. అలాంటి వారితో యుద్ధం చేయాలి. వారు ఇస్లాంను స్వీకరించునంత వరకు లేదా జిజియా చెల్లించుటకు అంగీకరించు వరకు వారితో యుద్ధం చేయండి.

ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు సహాయ సహకారాలను అందిస్తుంటారో అల్లాహ్ తాలా కూడ వారికి గోప్యముగా సహాయ సహకారాలను అందిస్తుంటాడు. ఇక నేను మీకు సలాంలు తెల్పుచున్నాను. అల్లాహ్‌కు అప్పగించు తున్నాను. (అల్ ఇక్తఫా బిమా తజ్‌మన మిన్ ముఘాజి రసూలుల్లాహ్ (స)... సంపుటి 2, భాగం 1, పుట 117-118, ఆలముల్ కుతుబ్ బెహారూత్ 1997)(సేకరణ తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్)

మరొక కథనములో చాలా వివరముగా ఇలా పేర్కొనబడింది. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ రజితో ఇలా అన్నారు. నేను నిన్ను పర్యవేక్షకుడిగా నియమిస్తున్నాను. తద్వారా నేను నిన్ను పరీక్షించి చూస్తాను, నీ తెలివి తేటలను తెలుసుకుంటాను. నిన్ను బయటికి పంపించి నీకు అనుభవ పాఠాలను నేర్పుతాను. ఒకవేళ నీవు నీ బాధ్యతలను చాలా మంచిగా నెరవేర్చినచో నేను నిన్ను నీ పదవిపైనే కొనసాగింపజేస్తాను. నీకు పదోన్నతి కల్పిస్తాను. ఒకవేళ నీవు బాధ్యతలను చక్కగా నెరవేర్చనిచో నేను నిన్ను తొలిగిస్తాను. కావున దైవభీతిని అవలంభించుకో. నీ బాహ్యమును అతడు ఎలా చూస్తున్నాడో నీ ఆంతర్గమును కూడ అలాగే చూస్తున్నాడు. మరల ఇలా తెలిపారు: ప్రజలలో ఎవరైతే అల్లాహ్ యొక్క స్నేహపు హక్కును ఇతరుల కంటే ఎక్కువగా చెల్లిస్తాడో అతడే అల్లాహ్‌కు అత్యంత సన్నిహితుడు. ఎవరైతే తమ ఆచరణల ద్వారా అల్లాహ్ యొక్క ప్రీతిని పొందుతాడో వారే అల్లాహ్ తాలాకు సన్నిహితులు అవుతారు. నేను ఖాలిద్ బిన్ సయీద్ రజికు బదులుగా నిన్ను నియమిస్తున్నాను. మూర్ఖత్వపు ఈర్షారాగాలను వదిలి వేయుము. అల్లాహ్ తాలాకు ఇలాంటి విషయాలు, అలా వ్యవహరించేవారు ఏ మాత్రం ఇష్టం లేదు. నీవు నీ సైన్యం వద్దకు వెళ్ళినప్పుడు వారితో మంచిగా వ్యవహరించుము. వారి శ్రేయస్సు కోసం ప్రయత్నించుము. వారికి మంచిని చేస్తావనే నమ్మకాన్ని కల్పించుము. వారిని ఉద్దేశించి మాట్లాడినప్పుడు సంక్షిప్తముగా మాట్లాడుము. ఎందుకనగా ఎక్కువగా మాట్లాడినచో అనేక విషయాలు మర్చిపోతుంటారు. నీవు నీ ప్రవర్తనను సరిచేసుకొనుము. అప్పుడే ఇతరులు కూడ నీతో సక్రమంగా వ్యవహరిస్తారు. నాయకులు సరిగా ఉన్నచో ప్రజలు కూడ సరిగానే ఉంటారు. నమాజ్‌లను వాటి సమయానికి అనుకూలముగా , రూకూ, సజ్దా చేస్తూ పూర్తిగా చదువుము. వాటిని భక్తి శ్రద్ధలతో చెల్లించుము. శత్రువు రాయబారి మీ వద్దకు వచ్చినప్పుడు వారిని గౌరవించండి. రాయబారి వచ్చినప్పుడు వారిని గౌరవించాలి. వారు తక్కువ సమయం ఉండునట్లు చూసుకోవాలి. మీ సైన్యం నుండి తెలుసుకోకుండా ఉండడం కోసం అతనిని మీ సైన్యం నుండి త్వరగా వెళ్ళగొట్టాలి. ఇది కూడ ఒక వివేకమైన విషయం. రాయబారి వచ్చినప్పుడు తక్కువ సమయం ఉండునట్లు చేసి ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా పంపించాలి. మీ

వ్యవహారాలకు చెందిన ఏ ఆంశంను తెలుసుకోకుండా చూడాలి. మీ లోపాలు కూడ బయటపడకుండా జాగ్రతగా చూసుకోవాలి. మీకు చెందిన ఏ విషయాలు తెలియకూడదు. వారిని మీ సైన్యంలో మధ్యలో ఉంచాలి. ఎవరు కూడ వారితో మాట్లాడకుండా చూసుకోవాలి. నీవే స్వయముగా వారితో మాట్లాడినప్పుడు మీ రహస్యాలు బయటపడకుండా ఉండునట్లుగా మాట్లాడాలి. మీరు మాట్లాడే విషయాలు స్పష్టముగా ఉండాలి. నీవు ఎవరితోనైన సలహా తీసుకోవాలని భావించినచో వారికి వాస్తవాన్ని తెలుపుము. అప్పుడే సరైన సలహాను ఇస్తారు. సలహా దారుడి వద్ద ఏ విషయాన్ని దాచకూడదు. లేనిచో నీ వల్లనే నీకు నష్టం జరుగుతుంది.

ఇది కూడ ఒక విధానం. ఎవరి నుండైన సలహా తీసుకోదలచినచో వారికి అన్ని విషయాలను గూర్చి స్పష్టముగా తెలపాలి. అప్పుడే వారు మంచి సలహాను ఇస్తారు. ఫలితముగా నష్టం తక్కువగా కూడ జరుగుకుండా చూసుకోవచ్చును.

రాత్రి వేళలో నీ మిత్రులతో కలిసి మాట్లాడుము. నీకు చాలా విషయాలు తెలుస్తాయి. రాత్రివేళనే నీవు సమాచారాన్ని సేకరించుటకు ప్రయత్నించుము అప్పుడే చాలా విషయాలు నీకు తెలుస్తాయి. రక్షణ కోసం అధికులను నియమించుము. వారిని సైనికులలో తిరిగి వచ్చునట్లుగా చూడుము. ఎక్కువగా సమాచారం ఇవ్వకుండానే సైనిక పటాలంలో పర్యటించుము. ఎవరైతే తమ విధులలో నిర్లక్ష్యముగా ఉంటారో వారికి తగిన శిక్షను విధించుము. శిక్షించునప్పుడు నేరాన్ని మించి శిక్షించ కూడదు. రాత్రివేళ ఒక్కొక్కరిని విధులపై నియమించుము. రాత్రి ప్రారంభ ధశలో ఢ్యూటి ఇచ్చేవారి సమయాన్ని ఎక్కువగా నియమించుము. పగలుతో ఉన్నందున ఈ డ్యూటి చాలా తేలికగా చేయగల్గుతారు. ప్రారంభదశ రాత్రి డ్యూటీలను ఎక్కువ సమయం నియమించాలి. ఎందుకనగా ఆ సమయంలో మేలుకువగా ఉండడం సులువు. రాత్రి చివరి దశలో ఢ్యూటిని తక్కువ సమయం ఉండునట్లు చూడాలి. నెరస్తుడిని శిక్షించడానికి భయపడకూడదు. శిక్షించుటలో మెతకదనాన్ని చూపించకూడదు. శిక్షించుటలో త్వరపడకూడదు. మొత్తానికే శిక్షించకుండా ఉండ కూడదు. మరల ఇలా తెలిపారు: నీ సైన్యంను గూర్చి అజ్ఞానంగా ఉండకూడదు. వారు చెడిపోతారు. నీ సైనికులను అనుమానించి, వారిని అవమానించకూడదు. వారి వ్యక్తిగత విషయాలను ప్రజల ముందు ప్రస్తావించకూడదు. వారు చెప్పిన దానిని వినవలెను. తిరుగుబోతులతో కూర్చోవద్దు. నిజమైన, మంచిని కోరు ప్రజల తో కూర్చోవలెను. శత్రువులతో పోరాడుచున్నప్పుడు ధీటుగా నిలబడవలెను. పిరికి తనం చూపకూడదు. అలా చూపినచో ప్రజలు కూడ పిరికి వారు అవుతారు. యుద్ధ సంపద విషయంలో తప్పుగా వ్యవహరించకూడదు. అలా చేసినచో ఇతరుల ముందు చేతిని చాపునట్లు చేస్తుంది. విజయాన్ని, సహాయాన్ని రాకుండా చేస్తుంది. చర్చీలలో తమను తాము అంకితం చేసుకోని ఉండేవారు కూడ నీకు కనిపిస్తుంటారు. నీవు వారిని వారి పని చేసుకోనివ్వుము. వారిని వారి స్థితిలో వదిలి వేయుము.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 253-254 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006).

ఇదొక సంపూర్ణమైన కార్యాచరణ. ప్రతి నాయకుడికి, ప్రతి పదవిదారుడికి, పని చేయువారికి, ఆచరించు వారికి తప్పకుండా వర్తించును. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ యజీద్ రజి చేతిని పట్టుకొని వారికి వీడ్కోలు పలుకుతూ ఇలా అన్నారు: గౌరవ ప్రదమైన ముసల్మానులపై నేను నిన్ను అమీర్‌గా నియమించడం ఇదే మొదటిసారి. ముసల్మానులు తక్కువ స్థాయి గలవారు కాదు, బలహీనులు కాదు, చెడ్డవారు కాదు, మత విద్వేశాలను కల్గినవారు కాదు.

కావున నీవు వారితో మంచిగా వ్యవహరించుము. వారితో మృదువుగా సంభాషించుము. వారిపై నీ చేతిని ఉంచుము. ముఖ్య విషయాలలో వారిని సంప్రదించుము. వారితో ఉత్తమముగా నడుచుకొనుము. అల్లాహ్ నీకు మరియు నీ తోటి వారికి మంచిగా నడుచుకొను వారిగా తీర్చిదిద్దును గాకా!. మరల ఇలా తెలిపారు: మా ఖిలాఫత్ బాధ్యతలను నెరవేర్చుటలో మాకు సహకరించుము అని తెలిపారు. ఆ తరువాత హజ్రత్ యజీద్ రజి తమ సైన్యాన్ని తీసుకొని సిరియాకు బయలుదేరినారు.

హజ్రత్ అబూబకర్ రజి ప్రతి ఉదయం, సాయంత్రం, ఫజర్ మరియు అసర్ నమాజ్‌ల తరువాత ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్!నీవే మమ్ములను పుట్టించావు. మా కంటూ ఎలాంటి ప్రత్యేకత లేదు. నీవే మాపై నీ నుండి దయను, కరుణను కురిపించావు. మావైపు నీ ప్రవక్తను పంపావు. నీవే మాకు మార్గదర్శకాన్ని చూపావు అంతకు ముందు మేము మార్గభ్రష్టులంగా ఉండేవారము. నీవే మా మనస్సులో విశ్వాసపు అభిమానాన్ని పుట్టించావు. అంతకు ముందు మేము అవిశ్వాసులముగానే జీవించేవారము. సంఖ్యా పరంగా మేము చాలా తక్కువగా ఉండే వారము. నీవే మా సంఖ్యను పెంచావు. మేము చెల్లాచెదురుగా ఉండేవారము. నీవే మాలో ఐక్యతను ఏర్పర్చినావు. మేము బలహీనులగా ఉండేవారము. నీవే మాకు శక్తిని ప్రసాదించావు. నీవే మాపై జిహాద్‌ను విధిగాంవిప జేశావు. ఎప్పటి వరకైతే అన్యారాధులు లా ఇలాహ ఇల్లల్లాహు ను పఠించరో, లేదా జిజియాను చెల్లించటకు సిద్ధపడరో లేదా నిస్సహాయులుగా మారరో అప్పటి వరకు అన్యారాధులతో యుద్ధం చేయమని ఆదేశించావు. ముసల్మానులుగా మారాలి లేదా ముసల్మానులుగా మారుటకు సిద్ధముగా లేనిచో జిజియా చెల్లించుటకైన సిద్ధముగా ఉండాలి. ఓ అల్లాహ్! నీకు సాటి కల్పించిన, నిన్ను కాకుండా ఇతర అనేకులను దేవుడిగా భావించి ప్రార్థించిన నీ శత్రువుతో జిహాద్ చేసినందుకు మేము నీ సంతోషాన్ని నీ ప్రీతిగా కోరుకుంటున్నాము. ఓ అల్లాహ్ ! నీవు కాకుండా మరెవ్వరు అరాధనకు అర్హులు కారు. దుష్టులు పలికేదాని కంటే నీ వైభవం ఎంతో గొప్పది. ఓ అల్లాహ్! నీ అన్యారాధ శత్రువులకు వ్యతిరేకముగా నీ ముసల్మాను దాసులకు సహాయంను అందించుము. ఓ అల్లాహ్! ముసల్మానులకు సులువుగా విజయాన్ని ప్రసాదించుము. వారికి పూర్తి స్థాయిలో సహాయాన్ని అందించుము. వారిలో తక్కువ సహసం చేయువారికి కూడ ఎక్కువ సహసం చేయు స్థోమతను ఇవ్వుము. వారి పాదాలకు నిలకడను ప్రసాదించుము. వారి శత్రువుల పాదాలను చలింపజేయుము. శత్రువుల గుండెల్లో భయాన్ని నింపుము. శత్రువులను నాశనం చేయుము. శత్రువు పునాదులను పెకిలించుము. వారి పంటలను నాశనం చేయుము. వారి భూములకు, వారి ఇళ్ళకు, వారి సిరి సంపదలకు, వారి సంకేతాలకు మమ్ములను వారసులుగా చేయుము. నీవే మా పర్యవేక్షకుడివి. నీవే మమ్ము కరుణించుము. నీవే మా వ్యవహారాలను చక్కబెట్టుము. నీ అనుగ్రహాలను పొందుటకు మమ్ములను కృతజ్ఞతలు తెల్పువారిగా మార్చుము. నీవు మమ్ములను, విశ్వాస పురుషులను, విశ్వాస మహిళలను, ముసల్మాను పురుషులను, ముసల్మాను మహిళలను క్షమించుము. మాలో ప్రాణాలతో ఉండువారిని, మాలో మరణించిన వారిని కూడ క్షమించుము. అల్లాహ్ మమ్ములను, మిగిలిన వారిని ప్రపంచంలో మరియు పరలోకంలో నిజాయితితో నిలకడగా ఉండువారిగా చేయుము. నిశ్చయముగా అల్లాహ్ విశ్వాసులపై చాలా కనికరం చూపును, పదే పదే దయచూపును.

(అల్ ఇక్తఫా బిమా తజ్‌మనా బిన్ మఘాజి రసూలుల్లాహ్ (స).... సంపుటి 2, భాగం 1, పుట 118-119, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997)

రెండవ సైన్యం షుర్‌హబీల్ బిన్ హస్నా రజి గారిది. హజ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజి తండ్రి గారి పేరు అబ్దుల్లాహ్ బిన్ ముతాఅ కాగా, వారి తల్లి పేరు హస్నా. వారికి ఉన్న బిరుదు అబ్దుల్లాహ్. హజ్రత్ షుర్‌హబీల్ తండ్రి బాల్యాంలోనే మృతి చెందారు. కావున వీరు రజి తన తల్లి పేరుతో అనగా షుర్‌హబీల్ బిన్ హస్నా పేరుతో పిలువబడేవారు. హజ్రత్ షుర్‌హబీల్ రజి ప్రారంభకాలంలోనే ఇస్లాంను స్వీకరించిన వారిలో ఒకరు. ఖులఫాయే రాషిదీన్‌ల సేనాధిపతులలో వీరు చాలా ప్రాచుర్యం కల్గిన సేనాధిపతి. హిజ్రి 18వ సంవత్సరంలో 66 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

(సేకరణ: ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 619-620, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజిను పంపుటకు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ రజిను సాగనంపిన 3 రోజులకు సాగనంపాలని నిశ్చయించుకున్నారు. మూడవ రోజు గడిచిపోయిన తరువాత వారు రజి హజ్రత్ షుర్‌హబీల్ రజికు వీడ్కోలు పలికారు. ఆపై ఇలాఅన్నారు: ఓ షుర్‌హబీల్! నేను యజీద్ బిన్ అబూసుఫ్యాన్‌కు చేసిన హితోపదేశాన్ని నీవు వినలేదా? అని అడిగారు. అందుకు వారు ఎందుకు వినలేదు, నేను వాటిని విన్నాను. (నేను చదివి వినిపించిన వాటిని) అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నేను వారికి చేసిన హితోపదేశాలనే చేస్తున్నాను. అంతేగాకా యజీద్‌కు చేయకుండా మర్చిపోయిన వాటిని కూడ నీకు హితోపదేశం చేస్తున్నాను అని అన్నారు.

సమయానికి నమాజ్ చేసుకోవాలని నేను నీకు హితోపదేశం చేస్తున్నాను. యుద్ధ సమయంలో మీకు విజయం లేదా వీరమరణం లభించు వరకు నిలకడగా ఉండాలి. అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించుము. జనాజలో పాల్గొనుము. ఎల్లప్పుడు అల్లాహ్‌ను స్మరించుకుంటూ ఉండాలి. అబూసుఫ్యాన్ వారితో ఇలా అన్నారు. యజీద్ వీటిని ముందు నుండే ఆచరిస్తున్నారు. సిరియాకు వెళ్ళడానికి ముందు నుండే వారు వీటిని ఆచరించేవారు. వారు ఇకపై ఇంకా పటిష్టముగా ఆచరిస్తునే ఉంటారు. ఇన్షా అల్లాహ్.హజ్రత్ షుర్‌హబీల్ రజి ఇలాసమాధానం ఇచ్చారు: అల్లాహ్ తాలానే మేము సహాయంను ఆర్జిస్తాము. అతడు కోరుకున్నదే

జరుగును. మరల హజ్రత్ అబూబకర్ రజికు వీడ్కోలు పలికారు. ఆపై తన సైన్యంతో సిరియాకు బయలుదేరినారు. హజ్రత్ షుర్‌హబీల్ రజి సైన్యం 3 వేల నుండి 4 వేల వరకు ఉంటుంది. వారికి ఇచ్చిన ఆదేశమేమనగా, తబూక్ మరియు బల్‌ఖాఅ వెళ్ళుము. అక్కడి నుండి మరల బుస్రా వరకు వెళ్ళుము. ఇది చివరి స్థానం. బుస్రా సిరియాకు చెందిన ఒక పురాతన మరియు ప్రముఖ నగరం. హజ్రత్ షుర్‌హబీల్ రజి బల్‌ఖాఅ వెళ్ళినారు. చెప్పుకోదగిన యుద్ధం ఏమి జరుగలేదు. బల్‌ఖాఅ కూడ సిరియాకు చెందిన ఒక నగరం. వీరి సైన్యం హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజికు ఎడమవైపు, అమర్ బిన్ ఆస్ రజి సైన్యానికి కుడివైపు ప్రయాణిస్తూ బల్‌ఖాఅ చేరుకున్నది. నగరంలోకి ప్రవేశించింది. దానిని చుట్టు ముట్టింది. కాని విజయం లభించలేదు. ఎందుకనగా ఇది రోమన్‌ల సురక్షితమైన మరియు పటిష్టమైన కేంద్రముగా ఉండేది.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 446-447 అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ పాకిస్తాన్)(అల్ ఇక్తిఫా బిమా తజ్‌మనూ మిన్ ముఘాజి రసూలుల్లాహ్ (స)..... సంపుటి 2, భాగం 1, పుట 120, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1997)(ఫ్రాంగ్ సీరత్, పుట 58-61, జవార్ అకాడమీ కరాచి)

మూడవ సైన్యం అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి గారిది. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి గారి పేరు ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్. వారి తండ్రి గారి పేరు అబ్దుల్లాహ్ బిన్ జర్రహ్. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తన బిరుదుతో పిలువబడేవారు. నిజానికి వారిని వారి తాతా జర్రహ్ గారి వారసులుగా చేశారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భూమిపై ఉండగానే స్వర్గపు శుభవార్తను ఇచ్చిన 10 అనుచరులలో వీరు ఒకరు. ఈ పది మందినే అష్ర ముబష్షిరహ్ అని పిలుస్తారు. వారు హిజ్రి 18వ సంవ్సతరంలో 58 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబతు, భాగం 3, పుట 475, ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005) (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 126, ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2008) (ఇస్తియాబ్ సంపుటి 2, పుట 343, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మూడవ సైన్యంను హజ్రత్ అబూబకర్ రజి సిరియా వైపు పంపించారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ సైన్యానికి అమీర్‌గా హజ్రత్ అబూ ఉబైదహ్ రజి కొనసాగుతున్నారు. వారిని హిమస్ వైపు పంపించారు. హిమస్ కూడ దిమిష్కస్ కు సమీపంలోని ఒక పురాతన మరియు పెద్ద నగరం. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం 7వేల వరకు ఉంటుంది. మరొక కథనములో వారి సైన్యం సంఖ్య 3వేల నుండి 4 వేల వరకు గలదు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మార్గ మధ్యలో నడుస్తూ బల్‌ఖా నగరపు మరొక నగరం మఅబ్ నుండి వెళ్ళిపోయారు. ఇది నగరం కాదు. కేవలం గుడారాలతో ఏర్పాటు చేసిన నగరం. అక్కడి ప్రజలతో వీరి యుద్ధం జరిగింది. కాని ఆ తరువాత వారు సంది చేసుకోవడానికి వచ్చారు. అందుకు వారు రజికూడ వారితో సందిని కుదుర్చుకున్నారు. సిరియా దేశంలో చేసుకున్న మొదటి సంది ఇది . (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 333-341, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి సేలాబి పుట 447)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అబూఉబైదహ్ రజితో పాటు ఖైస్ బిన్ హుబైరహ్‌ను కూడ పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని గూర్చి హజ్రత్ అబూఉబైదహ్ రజికు ఈ విధముగా తెలియజేశారు. అరబ్‌కు చెందిన గుర్రపు స్వారీ వీరులలోనే అత్యంత వీరుడైన మరియు గొప్ప వంశస్తుడైన వ్యక్తిని పంపుచున్నాను. వారిని గౌరవించుము.

జిహాద్ విషయంలో వారిని మించిన మంచి సంకల్పం గలవారు మరొకరు ఉన్నారని నేను భావించను. వారి సలహాలు, సంప్రదింపులు, యుద్ధ శక్తిని ముసల్మానులు ఉపయోగించుకోకుండా ఉండలేరు. వారిని నీ సమీపంలో ఉంచుకొనుము. వారితో సున్నితముగా, మర్యాదగా వ్యవహరించుము. జిహాద్ నుండి మీరు వేరుకాదనే విషయాన్ని వారికి తెలియునట్లు చేయాలి. ఫలితముగా వారి విజ్ఞత మీకు సహాయంగా నిలుచును. శత్రు సేనలపై విజయం సాధించుటకు వారు మీకు అనుకూలంగా పూర్తి స్థాయిలో ప్రయత్నించెదరు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజిఅక్కడి నుండి బయలుదేరినారు. హజ్రత్ అబూబకర్ రజి ఖైస్ బిన్ హుబైరహ్‌ను పిలిపించారు. ఆపై ఇలా అన్నారు. నిన్ను సమాజ శ్రేయస్సుకరుడైన అబూఉబైదహ్‌తో పంపిస్తున్నాను. ఒకవేళ ఎవరైన వారిపై దౌర్జన్యం చేసినచో వారు వారి దౌర్యన్యానికి ప్రతీకారం తీర్చుకోరు. ఒకవేళ వారితో ఎవరైన దురుసుగా ఎవరైన ప్రవర్తించినచో వారు వారిని క్షమించివేస్తారు. ఎవరైన వారితో అనుబంధాన్ని తెంపుకోవాలని చూసినచో వారు ఆ బంధాన్ని జోడించాలని చూస్తుంటారు. విశ్వాసుల పట్ల వారు చాలా కరుణతో వ్యవహరిస్తారు. అవిశ్వాసులతో కఠినముగా వ్యవహరిస్తారు. నీవు వారి ఆదేశాన్ని దిక్కరించకూడదు. వారు ఎల్లప్పుడు మీ మంచికొరకే ఆదేశిస్తుంటారు. నేను వారితో "మీరు కూడ వారి మాట వినాలి" అని చెప్పాను. కావున నీవు దైవభీతిని అనుసరిస్తూ వారికి మంచి సలహాలు ఇవ్వుము. నీవు అన్యారాధన కాలంలో, మూర్ఖత్వపు కాలంలో గొప్ప యుద్ధవీరుడవు అని మేము నీ గురించి వినుకుంటూ వచ్చాము. నిజానికి మూర్ఖత్వపు కాలంలో పాపము, అవిశ్వాసం రెండు తాండవిస్తాయి. కావున నీవు నీ శక్తిని, వీరత్వంను ఒక ముసల్మానుడిగా అన్యారాధుల కొరకు, అవిశ్వాసుల కొరకు ప్రదర్శించుము. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ నీకు గొప్పప్రతిఫలమును, ముసల్మానుల కొరకు గౌరవ మర్యాదలను అందిస్తాడు. ఈ హితోపదేశం విన్న తరువాత హజ్రత్ ఖైస్ బిన్ హుబైరహ్ రజి ఇలా అన్నారు. ఒకవేళ మీరు, నేను ఇరువురం ప్రాణాలతో ఉన్నచో మీకు నేను ముసల్మానుల రక్షణ కోసం మరియు అన్యారాధులతో చేసిన జిహాద్‌ను గూర్చి మీరు సంతోషించునట్టి ఎన్నో ఘటనలు మీకు చేరుతాయి. మీరు హర్షంను వ్యక్త చేస్తారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నీ లాంటి వారే అలా చేయగలరు. జాబియాలో (రోమన్‌ల) ఇద్దరు సేనాధిపతులను వ్యక్తిగత పోరాటంలో హతమార్చిన సమాచారం హజ్రత్ అబూబకర్ రజి తెలియగా వారు రజి ఖైస్ నిజమే చెప్పాడు. తన వాగ్దానంను నెరవేర్చి చూపినాడు అని అన్నారు.

(తారీఖే దిమిష్కస్ అల్ కబీర్ లి ఇబ్నే అసాకిర్ భాగం 52, జికర్ ఖైస్ బిన్ హుబైరహతుమక్షూహ్, పుట 336-337) దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి, బెహ్‌రూత్ 2001)

ఈ ప్రస్తావన ఇంకా ఉంది. తదుపరి జుమాలో కొనసాగుతుంది.

ఇప్పుడు నేను ఒక అమరుడిని గూర్చి ప్రస్తావించెదను. వీరు మన ప్రియమైన అమరుడు నసీర్ అహ్మద్ గారు . వీరు అబ్దుల్ ఘని గారి కుమారుడు. రబ్వా దారుల్ రహ్మత్ తూర్పులో ఉంటున్నారు. 12 ఆగష్టుకు ఒక అహ్మదియ్య శత్రువు చురకత్తితో దాడి వారిని హతమార్చినాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వివరాల ప్రకారం నసీర్ అహ్మద్ బస్‌స్టాప్‌లో ఒక వార్త పత్రికలు విక్రయించే మిత్రుని వద్ద ఉన్నారు. ఒక మతోన్మాది హాఫిజ్ షహ్‌జాద హసన్ అక్కడికి వచ్చాడు. నీవు అహ్మదీయుడివా? అని నసీర్ గారిని అడిగాడు. అందుకు నసీర్ గారు అవును .నేను అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన వాడిని అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఆ దుష్టుడు వ్యతిరేక నినాదాలు చేయాలని కోరాడు. అందుకు నిరాకరించడంతో తన సంచిలో ఉన్నటు వంటి చురకత్తిని బయటికి తీసి నినాదాలు చేస్తూ నసీర్ అహ్మద్ పై అనేక సార్లు దాడి చేశాడు. కొన్ని క్షణాలలోనే ఎన్ని గాయాలు చేశాడనగా, చివరికి ప్రాణాలు పోయాయి. మొత్తానికి ఆ చురకత్తి యొక్క గాయాలను తట్టుకోలేక నసీర్ అహ్మద్ గారు వీరమరణం పొందారు. అమరుడి వయస్సు అప్పటికి 62 సంవత్సరాలు. ఘటన జరిగిన తరువాత నిందుతుడు హత్య పాల్పడినందుకు తాను ఏ విధముగా బాధ పడడం లేదని, భవిష్యత్తులో ఇలాంటి అవకాశాలు దొరికినచో వాటిని కూడ చేజార్చుకోనని బహిరంగముగా తెలిపాడు. ఈ ఘటన మొత్తం కేవలం ఒక నిమిషపు వ్యవధిలోనే జరిగిందని చెప్పుతున్నారు. రెండున్నర నుండి మూడు నిమిషాల వ్యవధిలోనే నసీర్ గారిని ఆసుపత్రికి తీసుకవెళ్ళారు. కాని అల్లాహ్‌కు ఇదే ఇష్టం కావచ్చును. మొత్తానికి గాయాల వలన వారు ప్రాణాలు కాపాడుకోలేక పోయారు.

అమరుడి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతగారైన ఫిరోజొద్దీన్ గారు, రాయేపూర్, సియాల్కోట్ ద్వారా చేరింది. వారు 1935లో ఖిలాఫత్ సానియా సమయంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. ప్రైమరి విద్యాబ్యాసం తరువాత వారు పై చదువులు చదవలేదు. తమ తాత ముత్తాల నుండి వస్తున్న వ్యవసాయంనే చేసుకుంటూ వస్తున్నారు. 10 సంవత్సరాలకు పూర్వం వరకు వీరు కొంత కాలం


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

విదేశాలలో ఉన్నారు. మలేషియా వంటి దేశాలలో ఉద్యోగాలు చేస్తూ తిరిగి పాకిస్తాన్‌కు వచ్చారు.

10 సంవత్సరాలకు పూర్వం వీరు జిల్లా సియాల్కోట్ నుండి రబ్వాకు వలస వచ్చారు. ప్రస్తుతం వీరు ఖాళీగానే ఉంటున్నారు. గుండె పోటు వలన ఏ పని చేయడం లేదు. ఎక్కువ సమయం ప్రాంతీయ జమాఅత్ సేవలకే కేటాయిస్తుంటారు. ప్రస్తుతం వీరు మజ్లిస్ అన్సారుల్లాహ్‌లో ముంతజీమే ఏసార్ (త్యాగస్ఫూర్తి) మరియు ఆర్థిక శాఖలో చందాల సేకరులుగా సేవలందిస్తున్నారు. అనేక సుగుణాలను కల్గియున్నారు. తమ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి సహాయం చేస్తుంటారు. పేదల సహాయం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. మస్జిద్ పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. చాలా నమ్మకస్తులు. కృషి చేయువారు. కలవడి గలవారు, ధైర్యవంతుడు. వారి కాలికి దెబ్బ తగలడం వలన కాలు పగిలింది. అందువలన వారు చాలా కష్టముగా నడిచేవారు. అయినా కూడ రాత్రివేళ జమాఅత్ పరంగా ఏమైన డ్యూటీలను విధించినచో తప్పకుండా వచ్చేవారు. జుమా ప్రసంగం క్రమం తప్పకుండా వినేవారు. నమాజ్‌లను సల్పడంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చేవారు. తమ ప్రాంతంలో నమాజ్ విషయంలో పర్యవేక్షణలు కూడ జరిపేవారు. ఖిలాఫత్ పట్ల వారికి చాలా అభిమానం ఉండేది. ప్రతిరోజు ఫజర్ నమాజ్ తరువాత ఒక గంట పాటు మొబైల్ ఫోన్‌లో తిలావత్‌ను వినేవారు. ప్రతిరోజు దుఆ కోసం బెహిస్తి మఖ్బారహ్‌కు వెళ్ళేవారు. వారి ప్రాంత సదర్ ఇలా తెలిపేవారు. జమాఅత్ పనుల దృష్ట్యా వారిని ఎప్పుడు పిలిచిన వారు వెంటనే వచ్చేవారు. ఏనాడు కూడ వారు తిరస్కరించలేదు.

మృతుని కుమార్తె ముబారక గారు ఇలా తెలిపారు: వీరమరణం పొందడానికి కొన్ని రోజుల ముందు వారు ఒక కలను చూశారు. ప్రజలు గుమి కూడి ఉన్నారు. బాధకరమైన సంఘటన. అందుకు వారు దానధర్మాలు కూడ చేశారు. అంతేగాకా అమరులు కొంత కాలంగా పదే పదే తన రోజులు దగ్గర పడ్డాయని చెబుతూ వచ్చేవారు.

వారి జ్ఞాపకార్థం వారి భార్య పర్వీన్ అఖ్తర్‌తో పాటు ముగ్గురు కుమార్తెలను వదిలి వెళ్ళారు. అల్లాహ్ తాలా అందరికి సహనంను, ఓర్పును అనుగ్రహించుగాకా!.

వారి సోదరుడు తన్వీర్ అఖ్తర్ గారు ఈ విధముగా వ్రాసారు: ప్రాపంచిక విద్య మరియు జమాఅత్‌ను గూర్చి అంతగా లేకున్న కూడ బాల్యం నుండే జమాఅత్ కొరకు సేవ చేయుటలో మరియు ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం చూపడంలో ముందుండేవారు. ఒక సాధారణ మనస్తత్వం మరియు నిస్వార్థ జీవిగా ఉండేవారు. ఇతరుల సంతోషాన్ని చూసి ఆనందించేవారు. లాహోర్ నుండి పండుగలకు వచ్చినప్పుడు చాలా సామాగ్రిని తీసుకవచ్చేవారు. ఎప్పుడు వచ్చిన నూతన దుస్తువులను తన కోసం కుట్టించుకొని తీసుకవచ్చేవారు. పండుగ రోజు తాను వేసుకొనినా తరువాత ఆ దుస్తువులను నాకు ఇచ్చి నా పాత దుస్తువులను తాను వేసుకొని వెళ్ళేవారు. నేను జీవిత సమర్పితుడిని కావున నాకు ఇచ్చి వెళ్ళేవారు. వారి సోదరుడి కుమారుడు ఇలా తెలిపారు. జమాఅత్‌లో ఎవరికైన ఏదైన అవసరం పడవచ్చునని ఎప్పుడు ఫోన్‌ను తనతో పాటే ఉంచుకునేవారు. ఒకవేళ ఫోన్ లేనిచో ఏ విధముగా సంప్రదించాలి అని అనేవారు. రాత్రివేళ కూడ ఫోన్ మ్రోగినచో వెంటనే మేల్కొనేవారు. జమాఅత్ సేవకోసం సిద్ధంగా ఉండేవారు. రబ్వాలో మూల మూలకు సేవలందించుటకు వెళ్ళేవారు. రక్తదానం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. అలా వారు అనేక మంది ప్రాణాలను కాపాడినారు. గుండెపోటును గూర్చి వారు ఎన్నడు చింతించలేదు. సహాయం కోరిన వారికి సహాయం అందించడమే వారి దృష్టిలో ఉత్తమ గుణం. దాని ప్రాధాన్యత వారి అనారోగ్యం కంటే ఎక్కువగా వారికి ఉండేది.

అల్లాహ్ తాలా అమరుడి స్థాయిని పెంచుగాకా!, జన్నతుల్ ఫిర్దోస్‌లో ఉన్నత స్థాయిని అనుగ్రహించుగాకా!, వారి కుటుంబ సభ్యులకు సహాయకుడిగా నిలుచుగాకా! వారి సత్కార్యములు వారి పిల్లలకు అనుగ్రహించుగాకా!.

ఇన్షా అల్లాహ్ నమాజ్ తరువాత వారి పరోక్ష జనాజను చదివిస్తాను.

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**జీవితాంకిత ప్రాముఖ్యత,**

**జామిఅ అహ్మదియ్యాలో విద్యాభ్యాస శుభములు**

✦ ✦ ✦

(ఆలె ఇమ్రాన్: 105) అనగా మీలో కొందరు ఒక సంఘముగా ఏర్పడి ప్రజలను ఉత్తమత్వము వైపు ఆకర్షించి ఉత్తమత్వమును నేర్పి దౌష్ట్యము నుండి దూరముగా నుండు నట్లు చేయవలెను. ఇట్టి వారికే విజయము చేకూరును

అనగా దేవుని కొరకు అంకితమగుట, దేవుని ఇష్టముకై తన ఇష్టమును వీడుటయే ఇస్లాం.

దేవుని కొరకు సర్వమును అంకితము చేసినవారే అతన్ని ప్రేమింతురు.

అల్లాహ్‌ను ఆరాధించుట, సర్వము అతనికే అంకితము చేయుట మానవ జీవిత జన్మ ఉద్దేశము. మరో రకంగా దేవుని కొరకు జీవితమును అంకితము చేయుట అని అనవచ్చును. ప్రతి యుగములో ఈ దైవ అంకిత ప్రాముఖ్యత, అవసరము యుండెను. అవతరించిన సందేశహరులందరు జీవితము అంకితము చేసిన వారే. వారు దైవాంకిత సజీవ రూపములను నెలకొల్పి బలిదానము, త్యాగ ఉత్తేజమును మానవుల హృదయములలో గట్టిగా నెలకొల్పిరి. తద్వారా మానవుడు తన ప్రియమైన ప్రాణమును త్యాగము చేయుటకు కూడ వెనుకాడలేదు.

శ్రోతలారా! జీవితము అంకితము చేయు ఆరంభము దేవుని ఈ ఆజ్ఞ أَلَسْتُ بِرَبِّكُمْ తో అయ్యెనని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలియును. ఇటుల తన ప్రేమపూర్వక భావమును మానవుని హృదయములో ఏర్పరచి ఆ భావమును పెంపొందించుటకు తన ప్రతినిధి హజ్రత్ ఆదమ్‌ను భూమికి పంపెను. వారు దేవుని పిలుపును స్వీకరించిరి. అల్లాహ్ ప్రేమలో నిమగ్నమై తన పూర్తి జీవితమును అంకితము చేసిరి. ఇటులనే అబుల్ అన్బియా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ఈ మార్గములో ఎంతటి గొప్ప త్యాగములు సమర్పించిరనగా ప్రపంచము మనుగడ సాగించునంత వరకు వారి కొరకు దయానుగ్రహ ప్రార్థనలు చేయుట విశ్వాసుల సమూహముపై విధించబడెను. అల్లాహ్ ఆదేశము మేరకు తమ ప్రియమైన సతీమణి, గారాల కుమారుని జీవితము, మరణమును లెక్క చేయకుండా నీరు, నీడ లేని ఎడారి ప్రాంతములో వదులటయే కాక సంపూర్ణ విశాల హృదయముతో وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيفًا అనగా నేను భూమ్యాకాశములను పుట్టించిన వాని వైపు ఆకర్షింపబడుచు, నా శ్రద్ధను మళ్లించితినని తెలిపి أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ అనగా నేను సర్వలోక నాథునికి విధేయుడనని ప్రకటించిరి. జీవితాంకిత మైదానములో ఇబ్రాహీమ్ కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్ త్యాగము కూడ సాటిలేని త్యాగము. హజ్రత్ ఇబ్రాహీమ్ ఈ దృఢసంకల్ప కుమారుడు ఎగిరి దునికే వయస్సునకు చేరినప్పుడు తన వృద్ధ తండ్రి దైవస్వప్నమును బాహ్య రూపంలో పూర్తి చేయుటకు తన ప్రియమైన ప్రాణ త్యాగమును ఈ పదములలో సమర్పించిరి. يَا أَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ سَتَجِدُنِي إِنْ شَاءَ اللَّهُ مِنَ الصَّابِرِينَ (అస్సాఫ్ఫాత్:103) అనగా ఓ నా తండ్రి! నీకు ఆదేశించనట్లు చేయుము. అల్లాహ్ కోరినచో నీవు నన్ను నిశ్చయముగా సహనము వహించు వారిలో పొందెదవు.

ఈ ప్రత్యేక సందేశహరులలో ప్రథమ స్థానము మన ప్రియతమ నాయకులు విధేయతార్హులు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కలిగియుండిరి. వారు దైవ మార్గములో జీవితాంకిత భావమును అత్యున్నత స్థాయికి చేర్చిరి. పవిత్ర ఖుర్‌ఆన్ వారి హృదయ భావాలను, ఆత్మ పిలుపును శాశ్వతముగా ఈ అక్షరములలో భద్రపరచెను.

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ (అల్ అన్ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము. నా ఆరాధన, నా బలిదానములు, నా జీవితము, నా మరణము సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే.

ఈ కాలములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక సుపుత్రుడు, సంపూర్ణ దాసుడు, నిజమైన ప్రేమికుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

అలైహిస్సలాం మరల జీవింపజేసి చూపిరి. తమ ప్రియమైన యజమాని అడుగుజాడలో నడుచుచు ఇస్లాం జీవితము కొరకు తమ ప్రాణము, ధనము, గౌరవము, తమ సర్వ శక్తులు, సామర్థ్యములు ఇట్లనుచు అంకితము చేసిరి.

وقف راتو کنم گر جاں دھندم صد ہزار

అనగా ఒక లక్ష సార్లు నాకీ ప్రాణమివ్వబడినా ఈ మార్గములోనే అంకితము చేయుదును.

అంకితములో అనన్య శుభములు, అనంత లాభములు గలవు. అందుకే సందేశహరులు తమ దైవ కార్య పరిపూర్ణత పరంపరలో అంకితపు లాభములు, శుభములను తమ ఉనికి వరకే పరిమితము చేయక ప్రతి కాలములో 'అల్లాహ్ కొరకు నా సహాయకులెవరు' అని ప్రకటించి, విశ్వాసుల సమూహము దైవ ధర్మము కొరకు తమ జీవితములను అంకితము చేయవలెనని పిలుపునిచ్చిరి. విశ్వాసులలోని ఒక వర్గము సదా సందేశహరుని పిలుపును స్వీకరించి తమ జీవితములను సమర్పించిరి.

జీవితాంకిత ప్రేమికులలో సదుద్దేశముతో సమర్పించిన హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం కుమారుడి జీవితాంకిత మనోహర అంగీకారమును فَتُقُبِّلَ مِن أَحَدِهِمَا (అల్ మాయిదహ్:28) అనగా ఒకని బలి స్వీకరించబడెను అను ప్రేమ పూర్వక పదములలో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రస్తావించెను. అనంతరం పవిత్ర తల్లి హజ్రత్ మర్యమ్ అలైహస్సలాం సంతానమును అంకితము చేయు ఉత్తేజమును పవిత్ర ఖుర్‌ఆన్ فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ **(ఆలె ఇమ్రాన్:38)** అనగా ఆమె ప్రభువు ఆమెను ఉత్తమముగా స్వీకరించెను. అను పదములలో కొనియాడెను. ఇటువంటి అసాధారణ త్యాగ ఉదాహరణలున్నను మనము రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలమును చూసినప్పుడు ప్రవక్త అనుచరులు ఈ విశ్వాసపు హక్కును ఎంత గొప్పగా నిర్వర్తించిరనగా సింహాసనాధీశుడైన అల్లాహ్ వారి గురించి رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ (అల్‌బయ్యినహ్:9) అనగా అల్లాహ్ వారితో రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరని సాక్ష్యమిచ్చినట్లు తెలియును.

అంకితపు కథ ఇక్కడితోనే ముగియదు. وَآخَرِينَ مِنْهُمْ భవిష్యవాణి ప్రకారము తన ప్రత్యేక దయానుగ్రహముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థ రూపంలో విశ్వాసుల ఒక సమూహమును సిద్ధము చేసెను. ప్రవక్త (సల్లం) అనుచరుల వలె మహా గొప్ప ఉదాహరణలను మరల నెలకొల్పుటయే కాక ప్రతి ఉదయించు దినము وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَىٰ (అజ్జుహా:5) అనగా నిశ్చయముగా పరలోకము నీ కొరకు ప్రతి మొదటి స్థితి కంటే ఉత్తమమైనది. ఆచరణాత్మక విశ్లేషణ అగుచు అంకిత మైదానములో جان دی دی ہوئی اُسی کی تھی حق تو یہ ہے کہ حق ادا نہ ہوا అతడే ప్రాణమిచ్చెను. కాని సరైన హక్కు చెల్లించలేదని ప్రకటించుచు ప్రాణ, ధనమే గాక అన్ని రకాల త్యాగములను దైవ మార్గములో సమర్పించుచు విశ్వసనీయతపు నూతన అధ్యాయమును లిఖించుచున్నారు. وَذَالِكَ فَضْلُ اللهِ فَالْحَمْدُ لِلهِ عَلَىٰ ذَالِكَ.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ ఇస్లాం పునరుజ్జీవము కొరకు, ఇస్లాం వ్యాప్తికి, ఇస్లాం విజయమునకు పంపెను. ఇస్లాం మూలమును ప్రపంచములో మరల స్థాపించుటకు తమ సంస్థను పదే పదే ఇట్లు ఉపదేశించిరి. ఇందుకు జీవితాంకిత మైదానములో మనము గొప్ప గొప్ప త్యాగములు సమర్పించుటను ఇస్లాం విజయము మనతో కోరును. ఇస్లాం విజయ ఆసక్తికర దృశ్యమును మనముందుంచుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"సత్యము జయించును. గతములో వచ్చిన తాజాదనపు, కాంతివంతమైన రోజు ఇస్లాం కొరకు మరల వచ్చును. గతములో ఉదయించినట్లు ఆ సూర్యుడు సంపూర్ణముగా మరల ఉదయించును. కాని ఇప్పుడే కాదు. ప్రయత్నము, కష్టముతో మన కాలేయము రక్తసిక్తము కానిదే, దాని కొరకు సర్వ విశ్రాంతులను మనము పోగొట్టు కోనిదే, ఇస్లాం కొరకు సర్వ అవమానములను స్వీకరించనిదే ప్రత్యక్షము కాకుండా ఆకాశము దానిని నిరోధించును. ఇస్లాం జీవించుటకు మనతో ఒక దానమును కోరుచున్నది. అదేమిటి ? ఈ మార్గములోనే మనము మరణించుట. ఈ మరణముపైనే ఇస్లాం జీవితము, ముస్లిముల జీవితము, అల్లాహ్ ఉనికి ప్రకాశము ఆధారపడి యున్నది. దీని పేరే మరో రకంగా ఇస్లాం అనబడును".

(ఫతహ్ ఇస్లాం - రూహానీ ఖజాయిన్ సంపుటి 3 పుట 10-11)

శ్రోతలారా! ఇస్లాం కొరకు జీవితమును అంకితము చేయు కోరిక, ఉత్సాహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు యుండెను. జీవితమును అంకితము చేయుటలో అల్లాహ్ వారికి ప్రత్యేక ఉత్తేజము ప్రసాదించి యుండెను. దానిని వారిట్లు తెలిపిరి.

"స్వయాన నేను ఈ మార్గములో అనుభవము గలవాడిని. కేవలము అల్లాహ్ అనుగ్రహము, శుభముతో నేనీ అభిరుచి, సారస్వముతో ఎంతో ఆనందము పొందినాను. దైవ మార్గములో జీవితమును అంకితము చేయుటకు మరణించి మరల బ్రతికినచో, మరల మరణించి మరల బ్రతికినచో ప్రతి సారి నా ఉత్సాహము అభిరుచితో పెరుగుచూనే పోవును". (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 370)

ఏదో ఒక రూపంలో జీవితమును అంకితము చేయు వ్యవస్థ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నుండే అహ్మదియ్య సంస్థలో కొనసాగుచున్నది. ద్వితీయ ఖలీఫా హయాంలో ఇందులో ఒక క్రమ పద్ధతి ఏర్పడినది. ఈ పద్ధతిని నూతన వైభవముతో ఏర్పరచుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబె రహ్మహుల్లాహ్ అన్‌హు తమ దూరదృష్టితో భవిష్యత్తులో ఇస్లాం ప్రచార మైదానములో అవసరమగు అసాధారణ అవసరాలను గుర్తించుచు క్రీ.శ.1987 లో 'వఖ్ఫె నౌ' (జీవితాంకిత) పథకమునకు బీజము వేసిరి. اَلْحَمْدُ لِلّٰهِ. నేడీ బీజము ఒక మహా వృక్షముగా ఎదిగినది. మొత్తము ప్రపంచము నుండి వేలాది సంఖ్యలో జీవితాంకితులు ఇస్లాం సేవకు కంకణం కట్టుకొన్నారు.

నేడు భూభాగంపై ఒక్క అహ్మదియ్య సంఘములోనే తల్లులు హజ్రత్ మర్యమ్ ఆదర్శమును జీవింపజేయుచు జన్మించక ముందే తమ పిల్లలను దైవ మార్గములో సమర్పించుచున్నారు. కేవలము అహ్మదియ్య సంస్థలోనే హజ్రత్ ఇబ్రాహీమ్ పద్ధతిలో తమ కుమారులకు శిక్షణ ఇచ్చే తండ్రులు ప్రసాదించబడిరి. బాలలు యవ్వనమునకు చేరుకోగానే హజ్రత్ ఇస్మాయిల్ వలె اِفْعَلْ مَا تُؤْمَرُ అనుచు ఇస్లాం సేవ కొరకు తమ జీవితమును ఒక దృఢ సంకల్పముతో అంకితము చేయుచున్నారు.

శ్రోతలారా! ధార్మిక విద్యను పొంది ప్రపంచమునకు మార్గదర్శనము చేయుటకు జీవితాంకిత విశ్వాసులలో ఒక వర్గమును ఏర్పాటు చేయవలెనని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను.

**(అత్తౌబహ్:122)** అనగా విశ్వాసులు మొత్తానికి మొత్తము కలిసికట్టుగా బయలు దేరుట అసాధ్యము. కనుక వారు ధర్మజ్ఞానము పొందుటకు, తన జాతి వారిని జాగరూకులుగా చేయుటకు ప్రతి వర్గము నుండి ఒక పక్షము బయలు దేరవలయును. వారు వారి వైపు తిరిగి వచ్చినప్పుడు బహుషః వారు నాశనము నుండి రక్షింపబడుదురేమో!.

పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశము మేరకు ధార్మిక విద్య, ఇస్లాం ప్రచారము కొరకు సమర్పితుల ఆధ్యాత్మిక సైన్యమును సిద్ధము చేయుటకు ఈ జీవితాంకితుల విద్యాభ్యాసం, వారి శిక్షణ కొరకు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ. 1906లో తాలీముల్ ఇస్లాం పాఠశాలలో "ధార్మిక విభాగము"ను ఏర్పాటు చేసిరి. అనంతరం అది 'మదర్స అహ్మదియ్య' పేరున ఖ్యాతి చెందినది. నేడు 'జామిఅ అహ్మదియ్య' పేరున ప్రపంచ వ్యాప్తముగా పేరు ప్రతిష్టలు పొందినది.

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఈ పవిత్ర విద్యాలయ స్థాపన ముఖ్య ఉద్దేశము, కారణమునకు గల నేపథ్య భయమును సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వ్యక్త పరచిరి. వారిట్లనిరి.

"మన సంస్థలో గొప్ప వ్యక్తులు మరణించుచున్నారు. గొప్ప విధేయులైన మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు, మౌల్వీ బుర్హానుద్దీన్ గారు జీహ్‌లుమ్ మృతి చెందిరి. ఇటులనే ఇతర చాలా మౌల్వీలు మృతి చెందుచున్నారు. కాని విచారమేమనగా మృతి చెందుచున్న వారి ఉత్తరాధికారులు మాకు కనిపించడం లేదు".

(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 412)

గౌ॥ శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యాలయపు ఒక ఆసక్తికరమైన దృశ్యమును చూచుటకు రండి! ఇది ఎంత గొప్ప స్థాయి గల విద్యాలయమో, విద్యార్థులు ఎంతటి గొప్ప ఆధ్యాత్మికత కలిగి, దైవ ప్రేమికులుగా యుండిరో తెలియును. హజ్రత్ హాఫిజ్ రౌషన్ అలి రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఒక సారి నేనింకా భుజంచలేదు. పాఠము కొరకు నిరీక్షించుచుండగా భోజన సమయము దాటి పోయెను. ఇంతలోనే మా హదీస్ పాఠము మొదలయ్యెను. నేను నా ఆకలిని లెక్క చేయక పాఠములో నిమగ్నమైపోతిని. పాఠము చదువుచున్న విద్యార్థి ధ్వనిని నేను స్పష్టముగా వినుచుంటిని. అంతా చూచుచుంటిని. ఒక్కసారిగా పాఠపు ధ్వని నెమ్మగించెను. నేను జాగరూకునిగా వున్నను నా చెవులు వినకుండా, నేత్రములు చూడకుండా అయిపోయినవి. ఈ స్థితిలో ఒకడు నెయ్యితో చేసిన రొట్టెలు, ఏంచిన మాంసముతో కూడిన, సర్వం సిద్ధం చేసిన భోజనము నా ముందు తీసుకొచ్చి పెట్టెను. నేను ఎంతో అభిరుచితో భుజించడం మొదలు పెట్టినాను. నేను పుష్టిగా భుజించిన తర్వాత ఈ స్థితి మారిపోయినది. అనంతరం నాకు పాఠపు ధ్వని వినిపించడం మొదలైనది. నేను భుజించినట్లు నా శరీరము బరువెక్కినట్లు భావించుచుంటిని. నిజముగా భోజనము చేసిన తార్వత కలిగే ఆనందము, తృప్తి నాకు కలిగెను. వాస్తవానికి నేనెక్కడికి పోలేదు, నేను భుజించుచున్నట్లు నన్నెవరు చూడలేదు".

(కలామె అమీర్ పుట 50 31 అక్టోబర్ 1912)

విద్యార్థి ఈ స్థితి ఉపాధ్యాయునికి కూడ తెలిసెను. కనుక హజ్రత్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. "నా ఉపన్యాసము జరుగుచుండగా హాఫిజ్ రౌషన్ అలి ఆకాశ బోజనము ఆరగించెను. జాగారములోనే రొట్టెలు, కబాబ్ భుజించెను".

శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యా విభాగము 'జామిఅ అహ్మదియ్య' రూపంలో పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించిన పవిత్ర వృక్షము వలె తన వేర్లను ప్రపంచములోని వివిధ దేశములలో గట్టిగా స్థాపించుకొనినది. దీని శాఖలు ఆకాశమునకు తాకుచున్నవి. దైవ వాగ్దానము మేరకు تُؤْتِيْٓ اُكُلَهَا كُلَّ حِيْنٍۢ بِاِذْنِ رَبِّهَا దీని తియ్యని ఫలములతో ప్రపంచము ప్రయోజనము పొందుచున్నది.

శ్రోతలారా! వృక్షము తన ఫలములతో గుర్తించబడును. ఈ జామిఅ నుండి విద్యాభ్యాసం పొందిన పండితులు ప్రపంచములో విప్లవం సృష్టించిరి. యూరప్, అమెరికా, ఆసియా, ద్వీపములలో ఏ భూభాగమును దైవ ఏకత్వ సందేశము అందించనిదే వదలలేదు. వర్తమాన ఖలీఫా దృఢ సహాయకులుగా నుండి ప్రచార, శిక్షణ మైదానములో విజయము, సఫలముతో కూడిన ప్రపంచములోని ఏ జాతిలో లభించని చరిత్ర సృష్టించుచున్నారు. ఈ విద్యాలయము శుభముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థకు విజయము పొందిన సైనికాధిపతుల రూపంలో ఖాలిదీన్‌లను అందించెను. వీరిని సైనికాధిపతులుగా సత్య శత్రువుల ముందు ప్రవేశపెట్టుచు వాగ్దత్త ఖలీఫతుల్ మసీహ్ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు ఇట్లనిరి.

"హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ ఖిలాఫత్ కాలములో దాడులు జరుగుచున్నప్పుడు గర్వపడకుము. మీ తలలను (నిదర్శనములతో) విరగ్గొట్టుటకు నా వద్ద ఖాలిద్లు వున్నారని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనిరి. కాని అప్పుడు నేను తప్ప ఏ ఖాలిద్ లేకుండెను. కానిప్పుడు ఆ ఖాలిద్లు లేరని భావించకుము. ఇప్పుడు మన సంస్థలో అప్పటి కంటే ఎక్కువ ఖాలిద్లు వున్నారు. ఉదా॥ షంస్ గారున్నారు. మౌల్వీ అబుల్ అతా గారున్నారు. అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్ గారున్నారు. వీరు శత్రువుల నోరు మూయించే సమాధానములు ఇవ్వగలరు. ఇన్షాఅల్లాహ్. ఇత్తురు కూడ. అల్లాహ్ వీరి కలము, వాక్యములో అధికాధికముగా శుభము కల్గించును".

(అల్‌ఫజల్ రబ్వా 15 మార్చి 1957)

గౌ॥ శ్రోతలారా! వాస్తవానికి జీవితాంకితులు, వఖ్ఫె నౌ వారు ఖలీఫాకు గట్టి సహాయకులు. నిజమైన రీతిలో వర్తమాన ఖలీఫాయె వారి త్యాగములు దైవ సన్నిధిలో ఆమోదించబడుటకు మార్గదర్శనము చేయును. నాథి హృదయమును అనుసరించునట్లు జీవితాంకితులు వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధేయులుగా నుండవలెను.

జీవితాంకిత నిజమైన భావమును తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి.

"وَأَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَا భావము జీవితాంకితముతో గట్టి సంబంధము గలది. అంకితము స్వీకరించబడిన తర్వాత ఈ దుఆ నేర్పించెను. నీవు మమ్ములను ఎన్నుకొనినందున మేము నీ కొరకు అంకితమైనాము. కనుక నీవు మమ్ములను సేవకు నియమించుము. ఈ ఈ త్యాగములు చేయమని, ఇవి ఇవి మీ త్యాగస్థానములు మాకు చెప్పుము. తర్వాత మాతో అలసత్వములగును, లోపములగును, నీ ఆదేశమును నీ కోరిక మేరకు పూర్తి చేయలేము. అప్పుడు మమ్ములను క్షమించవలెను. పొరపాట్ల నుండి పదే పదే మమ్ములను క్షమించుము".

(ఖుత్బ ఈదుల్ అజ్‌హియ 5 ఆగస్టు 1987)

శ్రోతలారా! అహ్మదియ్య సంస్థ ప్రపంచవ్యాప్త విజయములకు నిర్వచనమని ఈ ఐదవ ఖిలాఫత్ ఆరంభము నుండే సూచనలిచ్చుచున్నది. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుట గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17 అక్టోబర్ 2014వ తేదీన సంస్థను ప్రత్యేకంగా సూచించుచు ఇట్లనిరి.

"ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుటతోనే బైఅత్ ఉద్దేశము పూర్తి అగును. దీని భావమును పొందుటకు ప్రపంచ పనులతో పాటు ధార్మిక విద్యను పొందడం, దానిని ఆచరించడం కూడ తప్పనిసరి. ...గొప్ప ఉద్దేశమును పొందుటకు ఆలోచనను కూడ గొప్పగా చేసుకోవలసిన అవసరమున్నది. స్వార్థము కొరకు కాదు అల్లాహ్ ప్రీతిని పొందుటకు త్యాగము చేయవలెను. ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచమునకు అందించు బాధ్యత మనకు అప్పగించబడినది. దీనిని మనము నిర్వర్తించవలెను".

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫె నౌ వీరులు అత్యధికంగా, అధిక సంఖ్యలో జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొంది ధార్మిక అవగాహన, చింతన పొంది దేవుని వైపు ఆహ్వానించు మైదానములో సేవలందించాలని అతి గొప్ప రీతిలో సూచనలిచ్చుచున్నారు. హుజూర్ ఇట్లనిరి.

"ప్రపంచములో ధర్మమును వ్యాపింపజేయుటకు ధార్మిక విద్య అవసరమని నేను మరల సూచించుచున్నాను. ధార్మిక విద్య బోధించు ఉద్దేశముతోనే స్థాపించబడిన సంస్థ ద్వారనే ఈ విద్య ఎక్కువ లభించును. అహ్మదియ్య సంస్థలో ఈ సంస్థ జామిఅ అహ్మదియ్య పేరున గుర్తింపు పొందినది. కనుక నూతన జీవితాంకితులు అధికముగా జామిఅ అహ్మదియ్యలో చేరవలెను."

మరల ఇట్లనిరి.

"జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించే వారిలో జీవితాంకితులు అధికముగా యుండవలెను. మన ముందు మొత్తం ప్రపంచపు మైదానము యున్నది. ఆసియా,

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఆఫ్రీకా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ద్వీపములు, ప్రతి ప్రాంతమునకు మనము చేరవలెను. ప్రతి ప్రాంతము, ప్రతి ఉపఖండములోనే కాదు, ప్రతి దేశములోనే కాదు, ప్రతి నగరములోనే కాదు, ప్రతి పట్టణములో, గ్రామములో, ప్రపంచములోని ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం అందమైన సందేశమును అందించవలసి యున్నది. ఈ కార్యమును కొందరు ప్రచారకులు నిర్వర్తించలేరు".

**(ఖుత్బా జుమా 18 జనవరి 2013)**

హుజూర్ జీవితాంకితులు ధార్మిక విద్యను పొందవలెనని సూచించుచూనే మరో వైపు ఈ సంతానమును తీర్చిదిద్దవలసిన బాధ్యత గల తల్లిదండ్రులకు గొప్ప శిక్షణనిచ్చే సూచనలు కూడ ఇచ్చుచున్నారు. వారిట్లనిరి.

"ఈ జీవితాంకితులు తెలివి తేటల దశకు చేరినప్పుడు సంస్థ కార్యక్రములలో పాల్గొనునప్పుడు వారు తమను తాము ధార్మిక సేవ కొరకు మాత్రమే సమర్పించవలెనని ఒకే ఒక్క ఆలోచన వారి మెదడులో యుండవలెను. మీ జీవిత ఉద్ధేశము ధార్మిక విద్య పొందడమేనని అధికముగా బాలల మెదడులో వేయవలెను. ధార్మిక విద్యాభ్యాసం కొరకు సంస్థ ధార్మిక సంస్థలలో ప్రవేశించుట అనివార్యమని బాలల మెదడులో ఆలోచన కలిగించవలెను. జామిఅ అహ్మదియ్యాలో ప్రవేశించు వారి సంఖ్య అధికముగా యుండవలెను".

**(ఖుత్బా జుమా 18 జనవరి 2013, మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్)**

మరల హుజూర్ ఇట్లనిరి.

"అల్లాహ్ సంతానము శిక్షణ కొరకు ఇతర పద్ధతులను సృష్టించవచ్చును. కాని తల్లిదండ్రులే శిక్షణ ఇవ్వవలెనని అతడు చెప్పెను. వీరు ధర్మమునకు ఉపయోగపడుటకు తమ స్థితి ప్రకారము గొప్ప ఉద్ధేశమును పొందుటకు వినియోగించుము. తమ పిల్లలు ధార్మిక పనులకు ఉపయోగపడే విధముగా శిక్షణనిచ్చుట అహ్మదీ తల్లిదండ్రుల అతి పెద్ద కర్తవ్యము. అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు విషయము, ప్రతిజ్ఞ పూర్తి అగును. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు ఆలోచన వారికి బాల్యము నుండే కలిగేటట్టు శిక్షణ ఇవ్వుము. అల్లాహ్ ఈ విషయములను మనకు అప్పగించి పరీక్షించును, బహుకరించును కూడ".

**(ఖుత్బా జుమా 17 అక్టోబర్ 2014)**

శ్రోతలారా! జీవితాంకిత ప్రాముఖ్యత విధితమే. దీని శుభములు అనంతమైనవి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు తెలిపెను.

**(హామీమ్ అస్సజ్దహ్:31)** అనగా నిశ్చయముగా మా ప్రభువు అల్లాహ్, అనుచు, నిలకడగా వుండు, వారిపై తరుచుగా దేవదూతలు ఇట్లనుచు అవతరింతురు. భయపడకుము. దుఃఖించకుము. ఈ స్వర్గము లభించినందులకు సంతోషించుము. దీని వాగ్దానము మీతో చేయబడుచున్నది.

శ్రోతలారా! సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణి 'నీవు నా వాడైనచో ప్రపంచమంతా నీదే' ఈ సూక్తి భావనమును స్పష్టముగా వివరించును. అనగా మొత్తం ప్రపంచ పోషకునికి మానవుడు  తమ జీవితమును సమర్పించినప్పుడు అల్లాహ్ అతని కొరకు మొత్తం ప్రపంచమును ధారపోయును. అతడు దైవ అనుగ్రహములు, కరుణలు, శుభములకు వారసుడగును. నిజమైన సంఘటనల ప్రపంచములో దిగి ప్రచార మైదానములో దైవ సహాయముల విశ్వాసభరిత కాంతులను తిలకించుటకు వెళ్లెదము రమ్ము.

జీవితాంకితుల విజయము అల్లాహ్ అనుగ్రహముపై ఆధారపడడమే కాక అసాధారణ రీతిలో వారి ప్రార్థనపై కూడ ఆధారపడి యుండును. అల్లాహ్ వారి ప్రార్థనలను ప్రత్యేకముగా ఆమోదించును. ఒక్కో సారి జీవితాంకితుని జీవితమునకు సంబంధించిన ప్రార్థనల ఆమోదముతో ఇతరుల విశ్వాసమును దృఢపరచును. మరోపారి జీవితాంకితుల ప్రార్థనలను ఇతరుల కొరకు ఆమోదించి వారి మార్గదర్శనమునకు కారణమగును.

మౌలానా నజీర్ అహ్మద్ ముబష్షిర్ గారు ఘానాలో యుండగా వ్యతిరేకులు ఇమామ్ మహ్దీ అవతరించినచో భూకంపము సంభవించవలెనని వాదించిరి. వాస్తవానికి సత్య నిరూపణకు ఇది ప్రమాణము కాదు. ఇటువంటి భవిష్యవాణి కూడ లేకుండెను. కాని వారు ఓ అల్లాహ్ నీవు శక్తిమంతుడవు! నీ శక్తి చిహ్నమును చూపుమని నిరాడంబరతతో  కోరిరి. దైవ మహిమ చూడండి! కొన్ని రోజులలోనే మొత్తం ఘానా భూభాగము భూకంపముతో కంపించెను. తద్వారా ఈ విషయము అనేకుల మార్గదర్శనము కొరకు ఉపయోగపడెను.

శ్రోతలారా! జీవితాంకిత ప్రచారకులు అనుక్షణం పూర్తిగా అల్లాహ్ రక్షణలో యుందురు. స్వయముగా అల్లాహ్ వారిని ప్రత్యేకముగా రక్షించును. ఇక్కడ నాకు హజ్రత్ మౌలానా రహ్మత్ అలి ఇండోనేషియా ప్రచారకుల సంఘటన గుర్తుకొచ్చెను. ఒక సారి అనుకోకుండా వారి వీధిలో అగ్ని వ్యాపించెను. ఇరుగు పొరుగులో నున్న గృహములను బూడిద చేయుచు వారి నివాసమునకు సమీపములో చేరెను. తుదకు అగ్ని రవ్వలు వారి నివాసముపై పడసాగెను. ఈ సున్నితమైన విషయమును చూసి మీరు వెంటనే గృహమును వదిలి వెళ్లమని ప్రజలు పట్టుబట్టిరి. కాని 'ఇన్షాఅల్లాహ్! ఈ అగ్ని మమ్ములను ఏమి చేయలేదు. ఈ గృహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సేవకుని, దైవ మార్గములో పని చేయుచున్న వీరుని నివాసము, అగ్ని మా బానిసయే కాదు మా బానిసల బానిస అని హుజూర్‌కు అల్లాహ్ దైవవాణి అందించెను." అని వారు పూర్తి నమ్మకము, నిదానముగా చెప్పిరి. హజ్రత్ మౌలానా రహ్మత్ అలి గారింకా మాట్లాడుచుండగానే అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకొనెను. కుండపోత వర్షము కురవడం మొదలయ్యెను. అది క్షణాల్లోనే అగ్నిని పూర్తిగా చల్లార్చినది.

జీవితాంకితుడు నమ్మకము, విశ్వాసముతో కూడిన గట్టి పర్వతముపై నిలుచును, ప్రపంచ శక్తులు దానికి తాకి ముక్కలు ముక్కలగునని మనకు ఈ సంఘటన ద్వారా తెలియును.

శ్రోతలారా! జీవితము అంకితము చేసినచో ఆహార కోరత ఏర్పడునని కొందరు అవివేకులందురు. విశ్వాస బలహీనత వలన ఇటువంటి ఆలోచన హృదయములో కలుగును. ఎందుకనగా అల్లాహ్ ఆహారము నొసంగువాడు. తనకు అంకితమైన వానిని ఎన్నడు వీడడు. వారి ఆహారము నొసంగడమే కాక వారి సంతానము, వారి బంధు మిత్రులను కూడ బహుమానములతో సత్కరించును.

తిర్మిజి షరీఫ్‌లో ఒక హదీసు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయూంలో ఇద్దరు సోదరులుండిరి. ఒక సోదరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విద్య, విజ్ఞానము పొందుటకు వచ్చేవాడు. రెండవ సోదరుడు సంపాదించేవాడు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద సోదరుడు (ఇతడు సంపాదనలో నాకు సహకరించడం లేదని) తన సోదరుని గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతని శుభము వల్లనే నీకు ఆహారము లభించుచున్నది కావచ్చు. **(తిర్మిజి హదీస్ సంఖ్య 2448)**

ఈ విషయములో ఖాలిదె అహ్మదియ్యత్ అబుల్అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

"ఇంట్లో అన్నదమ్ములము, అక్కా చెల్లెల్లము విద్యావసరాల కొరకు వారి వద్దకు పోయేవారము. వారు తమ జేబులో చేయ్యి పెట్టేవారు. నగదున్నచో వెంటనే ఇచ్చేవారు. చాలా సార్లు నగదు వుండేది కాదు. కనుక లేనిచో రేపు తీసుకోగలరని చెప్పేవారు. మా తండ్రి జీవితాంకితులు. ప్రపంచపరంగా ధనికులు కాకుండిరి. తెల్లారి మేము వెళ్లగా అటులనే జేబులో చేయ్యి పెట్టి మాకు కావలసిన నగదు సంతోషముతో మాకిచ్చేవారు. అబ్బాజాన్ వద్ద ఏదో డబ్బుల యంత్రముంది. రాత్రి దానిని నడిపి డబ్బులు తయారు చేసి ఉదయం మాకిస్తారని మేము  ఆలోచించే వారము. పరస్పరము చెప్పుకునే వారము కూడ. ఇటువంటి బాహ్యా యంత్రము వారి వద్ద లేకుండెనను విషయము విధితమే. కాని రాత్రి చీకటిలో వీచే ప్రార్థన, దృఢ నమ్మక యంత్రము తప్పక వారి వద్ద నుండెను. ఇదే అన్నిటి కంటే వారి అధిక విలువైన యంత్రము".

**(రిసాలా మిష్కాత్ సెప్టెంబర్ 2014 సంపుటి 33 పుట 9)**

తన జీవితమును అంకితము చేసి, ధార్మిక విద్యనభ్యసించి, ఇస్లాం పతాకమును ఎగురవేయుచు ప్రచారము వంటి పవిత్ర మార్గములో నడుచునో అతని జీవితములోని ప్రతి క్షణం అల్లాహ్ తాజా సజీవ సహాయ చిహ్నములను వీక్షించునని నేను ఉదాహరణగా మీముందుంచిన సంఘటనలు స్పష్టము చేయును.

అల్లాహ్ కొరకు తమ జీవితమును అంకితము చేయువారికి لَهُمُ الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا వాగ్దానము మేరకు ప్రాపంచిక సత్కారములతో కూడ సన్మానించును. ఈ విషయములో గౌ అబ్దుల్ వహాబ్ ఆదమ్ మిష్నరి ఇన్చార్జి ఘానాకు లభించిన ప్రాపంచిక సత్కారములను హుజూరె అన్వర్ తమ ఖుత్బాలో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 06 OCT 2022 Issue No. 40.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రస్తావించిరి. వారికి అమెరికా Inter Religous and International Federation for Peace తరపున Ambassador for Peace సత్కారము లభించెను. ఘానా ప్రభుత్వము తరపున Companion of the order of the Volta తో సన్మానించబడిరి. University of Cape Coast తరపున గౌరవ డాక్టరేట్ PhD పట్టా లభించెను.

వీరి సన్మాములను ప్రస్తావించిన తర్వాత హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"సదుద్దేశముతో అంకితము చేసినందుకు ఈ శుభములు అనగా ధార్మిక సేవతో పాటు అల్లాహ్ వారికి ప్రాపంచిక సన్మాములు కూడ లభించినవి. అంకితము చేయనిచో ఏ పనిలో యుందురో తెలియదు. వహాబ్ గారెవరో ఎవరికి తెలిసేది కాదు". **(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

జీవితాంకితులు స్వయముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అహ్మదియ్య ఖిలాఫత్ సత్యమునకు నిదర్శనము. జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం పొందిన ప్రచారకుల గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ధర్మము నేర్చుకొనుటకు సంస్థ కేంద్రములో వచ్చుట, పూర్తి సమ్మతముతో ధర్మమును నేర్చుకొనుట, తమ జీవితములను ధర్మము కొరకు అంకితము చేయుట, అనంతరం పూర్తి విశ్వసనీయతతో తమ అంకితమును నిర్వర్తించుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిషన్‌ను పూర్తి చేయుటకు ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధమగుట ఖిలాఫతె అహ్మదియ్య సత్యమునకు నిదర్శనము".

**(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

శ్రోతలారా! నేటి కాలములో జీవితాంకితమును మించి మరొక విషయము లేదు. అల్లాహ్ వాగ్దానములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ప్రకారము ఇస్లాం, అహ్మదియ్య సంస్థ తప్పక విజయము సాధించును. ఇది మన కొరకు తీర్మానించబడినది. ఆ స్పష్టమైన విజయ దినము మన ముందు ప్రకాశించుటకు గతము కంటే ఎక్కువ మన జీవితములను, మన పిల్లల జీవితములను అల్లాహ్ సన్నిధిలో అంకితము చేయు అవసరము గలదు. గతము కంటే అధిక ఆత్మోత్తేజముతో పనిచేయవలెను. ఆమీన్.

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉత్తేజభరిత ఉపదేశముతో నేను మీతో సెలవు తీసుకుంటాను. తమ సంస్థను ఉపదేశించుచు వారిట్లనిరి.

"నా సంస్థకు ఆదేశమిచ్చుచు ఈ విషయమును తెలుపుట నా కర్తవ్యమని నేను భావించుచున్నాను. దీనిని వినుట లేక వినకపోవుట ప్రతి ఒక్కరి ఇష్టము. మోక్షము కోరువాడు, పవిత్ర జీవితము, శాశ్వత జీవితమును కోరువాడు అల్లాహ్ కొరకు తన జీవితమును అంకితము చేయవలెను. నా జీవితము, నా మరణము, నా త్యాగములు, నా ప్రార్థనలు సర్వం అల్లాహ్ కొరకే అను స్థాయికి ప్రతి ఒక్కరు ఎదుగవలెను. హజ్రత్ ఇబ్రాహీమ్ వలె అతని ఆత్మ ప్రకటించవలెను. (أَسۡلَمۡتُ لِرَبِّ ٱلۡعَٰلَمِينَ) మానవుడు దేవునిలో లీనము కానంత వరకు, దేవునిలో మరణించనంత వరకు నూతన జీవితము పొందలేడు. దేవుని కొరకు జీవితమును అంకితము చేయుటయే నా జీవిత ముఖ్య ఉద్దేశముగా నేను భావించుచున్నట్లు మీరు చూచెదరు. నా ఈ కార్యమును మీలో ఎంత మంది ఇష్టపడుచు, దేవుని కొరకు జీవితమును అంకితము చేయు కోరిక గల వారున్నారో మీరు గమనించవలెను".

(అల్‌హకమ్ సంపుటి 4 నం.21 దిడి 31 ఆగస్టు 1900 పుట 4)

وَآخِرُ دَعوٰنَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

⌑ ✿ ❄

✡ ☪ ✠ ❖

హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు నవా తహ్‌సీల్ జిల్లా జాలంధర్‌లో ప్రముఖ అహ్లె మదీస్ ఉపన్యాసకులుగా యుండిరి. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనప్పుడు వారొక ఖుత్బాలో ఇట్లు స్పష్టముగా తెలిపిరి. పవిత్ర రమజాన్ నెలలో 13, 28వ తేదీలలో చంద్ర గ్రహణము, సూర్య గ్రహణము సంభవించినవి. ఇది ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటి. కనుక ఇమామ్ మహ్ది ఎప్పుడు, ఎక్కడి నుండి ప్రత్యక్షమగునో మనము నిరీక్షించవలెను. ఈ ఖుత్బా ఎంతో ప్రభావము చూపెను. (హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత) ఖాజీ మౌలా బఖ్ష్ గారు స్వయముగా స్వీకరించే అవకాశము పొందలేదు. కాని వారి పెద్ద కుమారుడు అనగా హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తండ్రి మియాఁ ఇమాముద్దీన్ గారికి ప్రకటనకర్త విషయము తెలియగా కొంత మేరకు చదివి, గ్రహించిన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపరచి బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

(మాఖూజ్ అజ్ మాసపత్రిక అల్‌ఫుర్ఖాన్ అక్టోబర్ 1967. సౌజన్యము మాసపత్రిక అన్సారుల్లాహ్ రబ్వా మే 1994 పుట 84)

హజ్రత్ గులాం అహ్మద్ ముజ్తబా రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1901లో నేను హాంకాంగ్‌లో ఉద్యోగము చేయుచున్నప్పుడు దుర్రె సమీన్‌ను నేను చూచినాను. సవరణకర్త అవతరణ కొరకు కాలము యాచించుచుండెను. విద్యావంతులలో ఏర్పడిన విభేదాల తీరును చూచి ఆయా విభేదముల నుండి ప్రతి వివేకి విసిగిపోయి ఒక సవరణకర్త అన్వేషణలో యుండెను. దుర్రెసమీన్ చూచి ఈ వ్యక్తి సత్యుడైనచో అదృష్టమే లేనిచో ఈ వ్యక్తి అసత్యములో హద్దులు దాటెనని నేనొక నిర్ణయానికి వచ్చియుంటిని. (ఇది ఎంతో గొప్ప పుస్తకము) ఇంతలోనే 'ఇజాల ఔహామ్' ను కూడ నేను దర్శించితిని. కాని హాంకాంగ్‌కు ఎవరు పంపినారో తెలియదు. నేను 'ఇజాల ఔహామ్' ను మొత్తం చదివినాను. ఈ పద్ధతిలోనే నేను 'ఇజాల ఔహామ్' గురించి ఇమామ్ మస్జిద్ హాంకాంగ్‌తో సంభాషించినాను. ఖసీదహ్ నీమతుల్లాహ్ వలియుల్లాహ్ ఫార్సీ ఇమామ్ మస్జిద్ హాంకాంగ్ వద్ద యుండెను. దానిని చదవడంతో మహ్దీ అవతరణ కాలము సమీపములో యున్నదని మాకు చాలా సహాయము లభించెను. నా స్వర్గీయ తండ్రి పఖీహ్‌గా యుండిరి. రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ అలైహిస్సలాం జన్మించినారని నా తండ్రి గారనిరి.

(రజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూఅ సంపుటి 7 పుట 116 - కథనము హజ్రత్ గులాం ముజ్తబా గారు (రజి) సక్న రసూల్‌పూర్ తహ్‌సీల్ ఖాదియాఁ జిల్లా గుర్దాస్‌పూర్)

మౌలానా ఇబ్రాహీమ్ బఖాపూరి రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఒక తండ్రి కొడుకులిద్దరు మౌల్వీ అబ్దుల్ జబ్బార్ గారి వద్దకు వెళ్లి ఇమామ్ మహ్దీ అవతరణ కొరకు సూర్య, చంద్ర గ్రహణ ప్రస్తావమున్న హదీసు సరియైనదేనా ? అని ప్రశ్నించిరి. మౌల్వీ గారిట్లు తెలిపిరి. హదీసు సరియైనదే. కాని మీరు మిర్జా గారి ప్రకటన మోసములో చిక్కుకోదూడదు. ఎందుకనగా వారు దీనిని తమ ప్రకటనకు సాక్ష్యముగా ప్రవేశపెట్టుచున్నారు. వాస్తవానికి ఈ హదీసు ప్రకటనకు సాక్ష్యముగా కాక ఇమామ్ మహ్దీ పుట్టుక గురించి గలదు. తండ్రి ఇట్లనెను. మౌల్వీ గారు! నేను మీతో ప్రశ్నించిన విషయమునకు మీరు సమాధానమిచ్చినారు. అది ఎవరిని బలపరచునో అను విషయమిట్లు గలదు. నా జీవితమంతా వాజ్యములలో గడిచినది. నేను దావా చేయనంత వరకు ప్రభుత్వము నన్ను సాక్ష్యము తీసుకరావలెననలేదు. ఇదే పరిస్థితి మిర్జా గారిది. వారి ప్రకటన ముందుగానే యున్నది. ఇప్పుడీ సూర్య, చంద్ర గ్రహణములు వారి ప్రకటనకు సాక్ష్యముగా నిలిచినవి. అందుకు మౌల్వీ గారు మౌనం వహించిరి. తండ్రీ కొడుకులిద్దరు తమ ఇంటికి తిరిగి పోయిరి".

(రజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూఅ సంపుటి 8 పుట 4 - కథనము హజ్రత్ మౌలానా ఇబ్రాహీమ్ గారు బఖాపూరి)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz